నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 21 జనవరి 2024 | www.navatelangana.com

ధరణి సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ -గజ్వేల్



'ధరణి సమస్యలు పరిష్కరించాలి. భూ రికార్డులను సరిచేయాలి. రైతు రుణమాఫీ, రైతుబంధును వెంటనే అమలు చేయాలి' అని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ధరణి రికార్డుల్లో భూమి వివరాలు తక్కువ ఎక్కువగా పడడం, అనేక మంది రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడంతో సంవత్సరాలతరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే ధరణికి సంబంధించిన సాఫ్ట్వేర్ అప్డేట్ చేసి రైతుల భూ రికార్డును సరిచేయాలన్నారు. పాస్‌బుక్‌లో వచ్చిన తప్పులను సరి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతుల వ్యవసాయ పెట్టుబడికి అందించే రైతు బంధు పథకం డబ్బులు విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కనుకయ్య ఐలయ్య వెంకటేష్ పాల్గొన్నారు.

గీతంను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం(7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల కోసం రుద్రారం గీతం యూనివర్సిటీని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్,డీఎస్పీ, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు, పటాన్‌చెరు తహసిల్దార్ భాస్కర్, ఆర్అండ్‌బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్ని చిమ్మికులు చేసినా

మెదక్ ఎంపీ స్థానంలో గెలిచేది కాంగ్రెస్సే

యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్

నవ తెలంగాణ- గజ్వేల్



బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మెదక్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కి ఒంటెత్తు పోకడలతో ముందుకు వెళ్లిందన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఇంకా మేలుకోలేకపోతున్నారన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రజలు దొరపోకోడలకు విసిగిపోయి ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించినట్లు చెప్పారు. అయినా బీఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోవడం లేదన్నారు. ఓటమిపై ఆత్మ పరిశీలించిన చేసుకోకుండా ఓటమికి ప్రజలదే తప్పు అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ హయాంలో తెచ్చిన సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసి మీడియా గొంతునొక్కి ప్రజల పక్షాన పోరాటం చేసిన వారిపై ప్రతిపక్షాల నాయకులపై అక్రమ కేసులు బనయించిన బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు పెడుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీఆర్ఎస్‌ను నామరూపాలు లేకుండా చేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో అజ్గర్, సుదర్శన్, సమీర్, డప్పు గణేష్, అహ్మదీపూర్ బాల గౌడ్, మామిడ్యాలా ఆంజనేయులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవ తెలంగాణ-మద్దూరు



క్రీడల్లో మద్దూరు యువత రాణించి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రామాలయ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు శనివారం బహుమతులు అందజేశారు. దాత హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మెన్ ఖాజా ఆరిఫ్ మొదటి బహుమతి ఇందాద్ టీంకు రూ.4 వేలు, రెండవ బాహుమతి ఉమిరు టీంకు రూ.3 వేలు అందజేవారు. సర్పంచ్ జనార్దన్ రెడ్డి, జగదీశ్వర్ గుప్తా ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు, దామెర. మల్లేశం, హ్యాండ్ బాల్ కమిటి అధ్యక్షులు మనోహర్, మాజీ ఎంపీటీసీ. బూరుగు నర్సింలు గౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మెన్ రాచకొండ సాయిలు, నాయకులు , నీల బాలకృష్ణ,బూరుగు రాజు, అబ్బు షరీఫ్, పార్శి,రామాలయ కమిటి సభ్యులు సతీష్, ప్రవీణ్, అల్ల. శ్రీకాంత్, శ్రవణ్, ప్రశాంత్, కార్తిక్, శేఖర్,.బీఎస్ఎఫ్ జవాన్ పోల్సాని. రవి, తదితరులు పాల్గొన్నారు

ప్రతీ ఒక్కరికి చట్టాల పట్ల అవగాహన అవసరం

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రతీ ఒక్కరికి చట్టాల పట్ల అవగాహన అవసరవమని.. అవగాహన కల్పించడమే న్యాయ విజ్ఞాన సదస్సుల లక్ష్యమని సీనియర్ సివిల్ జడ్జి సూరి కష్ణ అన్నారు. ఆచార్య డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మండల లీగల్ అవేర్నెస్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి సూరీ కష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహన చట్టం, మహిళా, నిర్భయ, 2005 సమాచార హక్కు లాంటి వివిధ రకాల చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కోర్టు న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, రుద్రయ్య స్వామి, బుజ్జమ్మ శ్రీనివాస్ కన్నా, కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ డా.చింతల హరికుమార్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్లు కే నందు గౌడ్, దత్తు, విజయలక్ష్మి, నర్సింలు, రమేష్, లావణ్య నికిత, దీపిక, శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.


23న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న (మంగళవారం) వికారాబాద్ జిల్లా పరిధిలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి ఏ.వందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ.వందన మాట్లాడుతూ.. ఈ జాబ్‌మేళాలో 50కి పైగా కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగాల కోసం విచ్చేస్తున్నారన్నారు. ఉద్యోగాల కోసం 18 నుండి 35 ఏండ్ల వయసు గల అభ్యర్థులు ఏడో తరగతి మొదలుకొని అన్ని రకాల గ్రాడ్యుయేట్స్ పోస్టు గ్రాడ్యుయేట్స్ ఇంజనీరింగ్ ఇలా అన్ని రకాల డిసిప్లేన్ల వారు హాజరు కావచ్చు అన్నారు.ఈ జాబ్‌మేళాకు హెల్త్ (ఫార్మసీ, నర్సింగ్) మార్కెటింగ్ మ్యానుఫ్యాక్చర్ నిర్మాణ రంగం రిటైల్ ఫైనాన్స్ అకౌంట్స్‌లకు సంబంధించిన ప్రఖ్యాత ప్రయివేటు పరిశ్రమల యాజమాన్యం వారు తమ పరిశ్రమలకు అవసరమయ్యే సిబ్బందిని ఎన్నుకున్నదన్నారు. ఎంపికైనా వారికి పదివేల నుంచి 50 వేల వరకు జీతం ఉంటుందన్నారు. వికారాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గవర్నమెంట్ హై స్కూల్ పక్కనగల మినీ స్టేడియంలో జరుగుతుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తూప్రాన్‌లో భారీ చోరీ


నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



షాపులో రూ.7 లక్షల నగదును గుర్తుతెలియని దొంగలు చోరీ చేసిన ఘటన శనివారం తూప్రాన్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... తూప్రాన్ పట్టణానికి చెందిన మామిళ్ల శ్రీకాంత్ నటరాజ్ ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. నటరాజ్ ఎంటర్ప్రైసెస్లో సిమెంటు స్టీల్ బ్రిక్స్ లాంటి వస్తువులను విక్రయిస్తుంటారు. యజమాని శ్రీకాంత్ రెండు రోజులకు సంబంధించిన రూ.7 లక్షలను షాపులోని కౌంటర్లో ఉంచి సాయంత్రం తాళం వేసి వెళ్లారు. శనివారం ఉదయం షాపు తెరవడంతో పైనుండి రేకులను తొలగించి ఉన్నట్టు గుర్తించారు. కౌంటర్‌లో డబ్బు కనిపించలేదు. వెంటనే యజమాని శ్రీకాంత్ తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీధర్, ఎస్సై శివానందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాత పంటల జాతరకు ఘన స్వాగతం

నవతెలంగాణ జహీరాబాద్







జహీరాబాద్ మండలంలో పాత పంటల జాతరకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సంక్రాంతి పండగ రోజు ప్రారంభమైన జాతర జహీరాబాద్, కోహీర్ మండలాల్లోని వివిధ గ్రామాల మీదుగా శనివారం జాంగార్పోలి తండాకు చేరుకుంది. గుడిగర్ పల్లి, లక్ష్మీ నాయక్ తండా, శాఖపూర్ మదులైతండాలో జాతర కొనసాగింది. ప్రజా ప్రతినిధులు నరేష్, పూలొసింగ్, ధర్మీబాయి, సుశీల, కమలిబాయి, తట్టు నారాయణ యాదవ్ జాతరకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్ వినయ్ కుమార్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ కాలం పొడగించాలి

- 1994-96 మాదిరి రెండేళ్లు పెంచాలంటున్న సర్పంచ్‌లు
- ఈ నెలాఖరుతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగింపు
- ప్రత్యేక పాలన వద్దు.. పదవీ కాలం పొడగింపే కావాలి
- నిధుల్లేక.. బిల్లులు రాక పంచాయతీలు డీలా
- ప్రభుత్వంపై వత్తిడి పెంచే దిశగా సర్పంచ్‌లు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఐదేళ్ల పదవి కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసే లోపే ఎన్నికలు జరపాల్సి ఉన్నా ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిపే పరిస్థితి లేదు. ఇటీవలే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మార్చిలో పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు తమ పదవి కాలాన్ని రెండేళ్ల పాటు పొడగించాలనే కొత్త డిమాండ్‌ను తెరమీదికి తెస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ప్రత్యేక అధికారుల పాలన వైపు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పదవి కాలం పొడగించాలనే కొత్త డిమాండ్‌తో రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు సర్పంచ్‌లు ప్రయత్నిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 467 పంచాయతీలున్నాయి. వీటితో పాటు వేలాది వార్డులున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 1613 గ్రామ పంచాయతీలకు 2019లో ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఐదేళ్ల పదవి కాలం ఈ నెలాఖరుతో పూర్తికానుంది. పదవి కాలం ముగిసిన వెంటనే సర్పంచ్‌లు, వార్డు సభ్యులంతా కూడా మాజీలవుతారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అందుకు అనుకూల పరిస్థితులేకపోవడంతో వాయిదా తప్పట్లేదు. పంచాయతీల్లో పరిపాలనా వ్యవహారాలు నడిచేందుకు వీలుగా ప్రత్యేక అధికారుల్ని నియమించడం లేదంటే ప్రస్తుత సర్పంచ్‌ల పదవి కాలాన్ని కొంత కాలం పాటు పొడగించడం ఇందులో ఏదో విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకోవాల్సి వస్తుంది. ఈ నెల 31తో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవి కాలం ముగియనున్నందున అంతలోపు ఎన్నికలు జరపాలి. కానీ..! నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మార్చిలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఇంతలోపే సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తున్నందున అంతలో ఎన్నికలు జరపడం వీలుకాని పరిస్థితి ఉంది. పైగా 2018లో వచ్చిన నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అప్పట్లో నిర్ణయించిన రిజర్వేషన్లు పదేళపాటు కొనసాగాల్సి ఉంది. అంటే చట్ట సవరణ చేస్తే తప్ప మార్పు చేయడం వీలుకాదంటున్నారు. పైగా బీసీ జన గనన చేయాలనే డిమాండ్ ఉంది. జనాభా లెక్కలు తేలాకనే రిజర్వేషన్ల విషయంలో స్పష్టత రానుంది. ఎన్నికలు జరిపే పరిస్థితులు లేకపోవడమే కాకుండా ఇలాంటి సాంకేతిక సమస్యలున్నందున తక్షణమే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాల్లేవని అధికారులు చెబుతున్నారు.

పదవి కాలం పొడగింపు డిమాండ్

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవి కాలం ముగియనున్న నేపథ్యంలో కొత్త డిమాండ్‌ను తెరమీదికి తెచ్చారు. 1994-96లో చేసిన మాదిరిగా సర్పంచ్‌ల పదవి కాలాన్ని రెండేళ్ల పాటు పొడగించాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. అప్పట్లో కూడా సర్పంచ్‌ల పదవి కాలం ముగియకముందే ఎన్నికలు జరపలేకపోయారు. దీంతో రెండేళ్ల పాటు పాత సర్పంచ్‌లకే పదవి కాలాన్ని పొడగించారు. ప్రస్తుతం కూడా సర్పంచ్‌ల పదవి కాలాన్ని రెండేళ్ల పాటు పొడగించాలని కోరుతున్నారు. తొమ్మిది నెలలుగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావట్లేదు. పైగా వివిధ పద్దుల కింద చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చాలా పంచాయతీలకు పది నుంచి రూ.30 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉంది. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల్ని చెల్లించాలనే డిమాండ్ కూడా తెరమీదికి వచ్చింది. ఈ విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం స్పందించారు. సర్పంచ్‌లు గ్రామానికి సంబంధించి క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ దామాలు, రైతు వేదికలు, ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాల ఇతర పనుల్ని చేశారు. వాటికి సంబంధించిన బడ్జెట్ సకాలంలో విడుదల కాకపోవడంతో గత ప్రభుత్వంలో బిల్లులు పెండింగ్‌లో పడిపోయాయి. వీటన్నిటి దృష్టా ప్రస్తుత సర్పంచ్ పదవి కాలాన్ని రెండేళ్లు పొడగిస్తే ప్రజలకు పరిపాలనా పరమైన విషయాల్లో ఏలాంటి ఇబ్బందులు రావనే అభిప్రాయాన్ని పలువురు సర్పంచ్‌లు వ్యక్తం చేస్తున్నారు. పైగా కొత్త ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల తర్వాత ఆయా శాఖలకు నిధులు కేటాయించనుంది. దీంతో పంచాయతీల్లో కొత్త పనులు చేయడమే కాకుండా పాత వాటికి కూడా నిధులొస్తాయి. దీంతో పాత బిల్లులు క్లియర్ అయితే పాత సర్పంచ్‌లకు కొత్త ఊరట లభిస్తుందని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు ఆయా మండలాల్లోని సర్పంచులు స్థానిక ఎంపీడీఓలకు వినతి పత్రాలిస్తున్నారు. సర్పంచుల పదవి కాలాన్ని పొడగించాలని, ప్రత్యేక అధికారుల పాలన పెట్టొద్దంటూ సిద్దిపేట, సిద్దిపేట అర్బన్ మండలాల్లో పలువురు సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ప్రత్యేక అధికారులా...? పదవి కాలం పొడగింపా..?

రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఏమిటనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. మరో 11 రోజుల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగియనున్నందున ఇంతలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ ఉన్నది. వారి పదవి కాలం ముగిసిపోనున్నందున చెక్ పవర్ చెల్లదు. దీంతో సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడగించాల్సి ఉంది. లేదంటే ప్రత్యేక అధికారుల్ని నియమించాలి. గతంలో అనేక సార్లు పంచాయతీ ఎన్నికల్ని సకాలంలో నిర్వహించలేని పరిస్థితుల్లో ప్రత్యేక అధికారుల్ని నియమించారు. అయితే ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులనే ప్రత్యక అధికారుల్నిగా నియమిస్తారా..? లేక ఎంపీడీఓలు, ఇతర అధికారుల్ని కూడా మేజర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తారా...? అనేది చూడాలి. సర్పంచ్‌లు కోరుతున్నట్లు పదవి కాలాన్ని పొడగిస్తారా చూడాలి.

రాష్ట్రంలో అత్యధికమంది సర్పంచ్‌లు బీఆర్ఎస్‌కు చెందిన వాళ్లున్నారు. వాళ్లకు పదవి కాలాన్ని పొడగించడం ద్వారా ప్రభుత్వానికి లాభమా నష్టమా అనేది కూడా పరిశీలించే అవకాశముంది. లేదంటే పదవి కాలం పెంచి సర్పంచ్‌లందర్నీ కాంగ్రెస్ వైపు తిప్పుకునే అవకాశమూ లేకపోలేదంటున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల పేరిట కాంగ్రెస్ తమ పట్టును పెంచుకుంటుంది. అలాగే గ్రామ పంచాయతీల్లోనూ పట్టు బిగించేందుకు ఏ రూపంలో ప్రయత్నిస్తుందో చూడాలి.

వివాహేతర సంబంధంతో వ్యక్తి దారుణ హత్య

- కట్టుకున్న భర్తనే ప్రియుడితో కలిసి కడతేర్చిన భార్య
- ఐదుగురిపై కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రమేష్ కుమార్
- 21 గంటల్లోనే కేసును చేధించిన పోలీసులు
- అభినందించిన జిల్లా ఎస్పీ రూపేష్



నవతెలంగాణ-జోగిపేట

వివాహేతర సంబంధానికి అడ్డు పడుతున్నాడని కట్టుకున్న భర్తనే.. ప్రియుడితో కలిసి భార్య హత్య చేయించింది. అందోల్ డబుల్ బెడ్ రూం వద్ద కిడ్నాప్ చేసి.. కారులో ఎక్కించి హతమార్చిన నిందితులు.. మృత దేహాన్ని రామాయంపేట శివారులోని కోనాపూర్ చెరువులో పడేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను జోగిపేట పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రమేష్ కుమార్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన పాపన్నపేట మల్లేశంకు, అందోల్ మండలం మన్‌సాన్‌పల్లికి చెందిన కల్పనతో 2005లో వివాహం జరిగింది. మల్లేశం జోగిపేటలో ఇస్త్రీ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అయితే కల్పనకు వివాహనికి ముందే మన్‌సాన్‌పల్లికి చెందిన మస్కూరి మహేష్‌తో వివాహేతర సంబంధంలో ఉన్నది. వివాహం తర్వాత కూడా ఆ బంధం అలాగే కొనసాగిస్తున్నది. ఈ విషయంపై మల్లేశం కుటుంబంలో తరుచూ గొడవలు జరుగుతుండేవి. దాంతో తన భర్తను ఎలాగైన అడ్డు తప్పించాలని భావించి.. ప్రియుడు మస్కూరి మహేష్‌కి వివరించింది. మస్కూరి మహేష్ రంగంపేటకు చెందిన తన మేనబావ ఉసికే అంబాజికి ఈ విషయాన్ని చెప్పగా.. గతంలో పాత నేరస్తుడుగా ఉన్న రంగంపేటకు చెందిన తలారి మహేష్‌తో పరిచయం చేయించి, రూ.50 వేలకు హత్య చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అడ్వాన్సుగా రూ.5 వేలు ఇవ్వగా, పలుమార్లు మరో రూ.30 వేలను అందజేశాడు. అయితే ఇదే విషయాన్ని తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ గంగారానికి చెందిన వజ్జరి మహేష్‌కు చెప్పడంతో అతను కూడా సహకరిస్తానని చెప్పాడు.

హత్య జరిగింది ఇలా...

వజ్జరి మహేష్ తన ఆటోలో మస్కూరి మహేష్‌తో కలిసి గురువారం రాత్రి జోగిపేటకు చేరుకుని ఆటోను బస్టాండ్‌లో పార్క్ చేశారు. జోగిపేట నుంచి టేక్మాల్‌కు వెళ్లి మస్కూరి మహేష్‌కు తెలిసిన వ్యక్తికి సంబంధించిన స్విఫ్ట్ కారును సెల్ఫ్ డ్రైవ్‌గా అద్దెకు తీసుకున్నారు. అక్కడి నుంచి కారులో రంగంపేటకు వెళ్లి.. మద్యాన్ని కొనుగోలు చేసి, తలారి మహేష్‌ను కారులో ఎక్కించుకుని జోగిపేటకు చేరుకున్నాడు. అక్కడ ఇండియన్ పెట్రోల్ పంపులో ఆ రాత్రి పడుకున్నారు. శుక్రవారం ఉదయం కల్పనకు ఫోన్‌చేసి నీ భర్తను చంపడానికి వచ్చాం.. అతడు బయటకు వచ్చే సమయాన్ని తెలియజేయాలని చెప్పారు. ఈ క్రమంలో శుక్రవారం 5:30 గంటల ప్రాంతంలో మల్లేశం బయటికి వెళ్లడంతో.. వెంటనే ఆ సమాచారాన్ని వారికి చెప్పింది. ఇంటి నుంచి బయటికి వచ్చిన మల్లేశం తలపై మస్కూరి మహేష్ బండరాయితో బలంగా కొట్టాడు. దాంతో అతడు స్పృహ కోల్పోవడంతో, కారులో వేసుకుని సంగుపేట వైపు వెళ్లారు. ఈ క్రమంలోనే కారులో మల్లేశం చేతులను కట్టేసి, గొంతు నొక్కడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మతదేహాన్ని కారు డిక్కిలో వేసుకుని రామయంపేట శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో రామాయంపేట సమీపంలోని కోనాపూర్ చెరువు వద్ద మతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయారు. అయితే శుక్రవారం ఉదయం మల్లేశం కిడ్నాప్‌కు గురయ్యాడని అతడి కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే శనివారం కోనాపూర్ చెరువు దగ్గర మల్లేశం మృతదేహం లభ్యమైంది. ఈ క్రమంలో పోలీసులు విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కాగా 22 గంటల్లోనే కేసును చేధించడంతో సీఐ నాగరాజ్, ఎస్ఐలు అరుణ్‌కుమార్‌గౌడ్, క్రాంతి కుమార్, ఎస్ఐ-2 మొగులయ్య, ఎఎస్ఐ అంజయ్యతో పాటు సిబ్బందిని ఎస్పీ రూపేష్, డీఎస్పీ రమేష్ కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే నేరం ఒప్పుకోవడంతో మస్కూరి మహేష్, పాపన్నపేట కల్పన, తలారి మహేష్, వజ్జరి మహేష్, ఉసికే అంబాజీలను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ ఆయన తెలిపారు.

అమ్మాయిలకు అవగాహన అవసరం

ఈ మధ్యకాలంలో జోగిపేట ప్రాంతంలో పోక్సో చట్టానికి సంబంధించిన కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని డీఎస్పీ రమేష్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా 16 నుంచి 18 ఏండ్లలోపు అమ్మాయిలకు అవగాహన రాహిత్యంతోనే ఈ కేసులు నమోదవుతున్నాయని తమ పరిశీలనలో తేలిందన్నారు. అమ్మాయిలు, తల్లిదండ్రులు దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కూడా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామన్నారు.

భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దేవస్థాన పాలక మండలి సమావేశం నిర్వహించడం దేనికి సంకేతం
- కబ్జాలకు గురౌతున్న స్థలాలను కాపాడాలని సీపీఎం వినతి

నవ తెలంగాణ కొమురవెల్లి



'కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి భూములను కాపాడండి. దేవాలయ పరిసర ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. దేవస్థాన పాలకమండలి సమావేశంలో కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్న విషయంపై విచారణ చేయించండి. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి' అని సీపీఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దేవాదాయ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఎం కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ 'మల్లికార్జున స్వామి దేవాలయానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలం సరిపోను లేకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో దేవాలయానికి కేటాయించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే నాథుడే లేదు. భూములకు రక్షణ లేకుండా పోతున్నది. కోట్లాది రూపాయలు విలువ చేసే భూమిని ఆక్రమించడానికి రాజకీయ నాయకుల అండతో కొంతమంది రియల్టర్లు ప్రయత్నం చేస్తున్నారు. వెంటనే దేవాలయ భూములకు హద్దులు ఏర్పాటు చేసి చుట్టూ గోడ నిర్మించి దేవాలయ భూములను కాపాడాలి. దేవాలయానికి వచ్చే భక్తులకు దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఎలాంటి మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్ బాత్రూంలు, తాగునీరు, వీధిలైట్లు కల్పించడంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే భక్తులకు సరిపోను మొబైల్ టాయిలెట్స్ బాత్రూంలు ఏర్పాటు చేయాలి. తాగునీరు అందించాలి. పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ నెల 12వ తేదీన దేవాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకమండలి సమావేశానికి కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి ఏ హోదాతో పాల్గొన్నారు. దేవాలయంలో రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించకూడదు. ఆ రోజు దేవాలయంలో కాంగ్రెస్ సమావేశం నిర్వహించిన కొమ్మూరు ప్రతాప్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ సమావేశానికి పర్మిషన్ ఇచ్చిన ఈవోపై చర్య తీసుకోవాలి' అని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగా కృష్ణారెడ్డి, రాంసాగర్ సర్పంచ్ తడూరి రవీందర్ , దాసరి ప్రశాంత్ కొమురవెల్లి మండల నాయకులు తెలు ఇస్తారి,బక్కెలి బాలకిషన్ ,తడూరి మల్లేశం, సాయిలు, నీల బిక్షపతి సార్ల నర్సింలు, కరోళ్ల ఎల్లయ్య, దాసరి చక్రపాణి బోడిగాం రాంరెడ్డి, అల్లం యాదయ్య తదితరులు పాల్గొన్నారు

అసెంబ్లీలో పేదోళ్ల సమస్యలు చర్చకు తీసుకురావడమే లక్ష్యం

- ఒక్క కమ్యూనిస్టు వందమందితో సమానం
- కొత్తకోట ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో పేదల సమస్యల పరిష్కారం పై గొంతు విప్పేందుకు ఒక్క కమ్యూనిస్టు శాసనసభ్యుడిగా తన వంతు కషి చేస్తానని కొత్తకోట శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూననేని సాంబశివరావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని భారత్ నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సన్మాన సభ, జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మతతత్వ బీజేపీని, అహంకార కేసీఆర్ పాలనను గద్దె దింపడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో విజయం సాధించామని.. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమితో కలిసి బీజేపీని గద్దెకించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను రెచ్చగొట్టి వారి ఓట్లను దండుకోవడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తున్నదన్నారు. బీజేపీ మైనార్టీ సెల్ విభాగంగా రాష్ట్రంలో ఎంఐఎం పనిచేస్తున్నదని దుయ్యబట్టారు. ఇది రాష్ట్ర ప్రజలందరూ గ్రహిస్తున్నారన్నారు. మతం కేవలం ఇంటి గడపకే పరిమితం అవ్వాలని.. బయటికి వచ్చిన అనంతరం అందరు సమానం సమానంగానే భావించాలనేది తమ లక్ష్యమన్నారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేదుకు మాత్రమే బిజెపి రామ మందిర ఎజెండాను తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నదన్నారు. కాబట్టి ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు ఈటి నరసింహ, వి ప్రకాష్‌రావు, జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ.. దేశంలో ఎంతోమంది ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఏది ఏమైనా నిరుపేదల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. అనంతరం సాంబశివరావును జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, పూజ, సీమా, అశ్వక్, మొయ్యద్దీన్, జహంగీర్, ఖాజామీయా తదితరులు పాల్గొన్నారు.

మత రాజకీయాలకు తెరలేపిన బీజేపీ

పార్లమెంట్ ఎన్నికల కోసమే అయోధ్య రామమందిరం

కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి

ఫిబ్రవరి 16న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం



నవతెలంగాణ - మెదక్

పార్లమెంట్ ఎన్నికల కోసమే బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలకు తెరలేపిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం పేర్కొన్నారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కోసమే బీజేపీ ప్రభుత్వం అయోధ్య రామ మందిరాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. నిర్మాణం పూర్తి కాకుండానే విగ్రహ ప్రతిష్ట చేయడం సరికాదని పీఠాధిపతులు సూచించినా పట్టించుకోలేదన్నారు. అక్షింతల పేరుతో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలను మతం మత్తులో ముంచుతుందని మండిపడ్డారు. దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని కార్మిక సంఘాలు సంయుక్తంగా ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి. బస్వరాజు, అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, జిల్లా నాయకులు కదారి నాగరాజు, బాలేష్, వెంకటరామిరెడ్డి, బాలనర్సు, పుష్ప, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఓటర్లను తొలగించండి



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు వారి రాష్ట్రాల్లో ఓటరుగా నమోదు ఉన్నప్పటికీ.. మాదారంలో కూడా ఓటు నమోదు చేసుకున్నారని వెంటనే వాటిని తొలగించాలంటూ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, మాదారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కలాలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మాదారం గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే మాదారం గ్రామంలో ప్రస్తుతం నమోదైన ఓటర్లలో వార్డుల వారిగా విభజన సరిగా లేదని వాటిని సరి చేయాల్సిన అవసరం ఉందంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్, రాజేందర్ సింగ్, వెంకటేష్ గౌడ్, రాజు లక్ష్మణ్ దుర్గా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్స్ సొసైటీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్స్ సొసైటీ కాలనీ సొసైటీ కార్యాలయంలో కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ అండ్ న్యాచురోపతి విద్యాసంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఉచిత ఆరోగ్య క్యాంప్‌ను కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్య సంస్థ నిపుణులు మాట్లాడుతూ.. ఈ శిబిరం ద్వారా అలసట, ఒత్తిడి, నిద్రలేమి, కీళ్ల నొప్పులు, వెన్ను నొప్పి మరియు తలనొప్పి వంటి అనేక రకాల అనారోగ్యాల నుంచి చాలా మంది ఉపశమనం పొందడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలు ఉచిత క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు .ఈ కార్యక్రమానికి విద్యా సంస్థ నిపుణులు మంజుల, సత్య, స్పందన, బిందు, రామ చంద్రం, రవీంద్ర మరియు దుర్గ భాయ్ మహిళ అధ్యక్షురాలు కల్యాణి, సెక్రెటరీ అరుణ, ప్రసన్న అనురాధ, స్వరూప, పుష్ప తదితరుల పాల్గొన్నారు.



కొత్త ఓటర్ల నమోదును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడుతున్న నూతన ఓటర్ల నమోదు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. జహీరాబాద్ పట్టణంతోపాటు పస్తాపూర్ రంజుల్ అల్లిపూర్ లలో చేపడుతున్నటువంటి బూతుల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాలను పరిశీలించి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని బర్దిపూర్‌లో శనివారం నిర్వహించిన బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్నికి ముఖ్య అతిథిగా బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలపై కార్యకర్తలకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు బలంగా ఉంటేనే నాయకుడు ముందుకు వెళ్తారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి బద్దం మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, మండల నాయకులు అడివెన్న, పాండు, సంగమేశ్వర్, మల్లేశం, కోటవెంకటేశం, పరుశురాం, శ్రీనివాస్, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రైతులు పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో పట్టా పాసు పుస్తకం పొందిన ప్రతీ రైతు తమ పొలాల్లో ఏ విధమైన పంటలు సాగుచేస్తున్నారో వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింగరావు అన్నారు. జహీరాబాద్ మండలంలోని చిన్న హైదరాబాద్‌లో శనివారం పర్యటించి. యాసంగి పంట సాగు వివరాల నమోదును తనిఖీ చేశారు. సర్వే నంబర్ల వారిగా ఏ పొలంలో ఏ పంట ఉన్నది అనేది వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని.. ఈ వివరాల ప్రకారమే భవిష్యత్తులో వివిధ పథకాలు వర్తింపజేస్తారన్నారు. కాబట్టి ప్రతీ రైతు పక్కాగా పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని గంజ్ మార్కెట్‌లో గల ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఫెర్టిలైజర్ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని.. స్టాకు వివరాలను బోర్డుపై రాయాలని యజమానులకు సూచించారు. లేనియెడల సీడ్ అండ్ ఫెర్టిలైజర్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ, ప్రదీప్ కుమార్, రాజు, రైతులు పాండు యాదవ్, వెంకటరెడ్డి, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవికుమార్

నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సదాశివపేట 6వ వార్డు కౌన్సిలర్ గుండు రవికుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా చైర్మెన్ ప్రవీణ్ బాలే చేతుల మీదుగా గుండు రవికుమార్ శనివారం నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గుండు రవికుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి (నేత-వృత్తి) చేనేత సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు. టీపీసీసీ చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని గవర్నమెంట్ న్యూ హైస్కూల్, గ్రామసభల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బాల్య వివాహాలు లింగ వివక్షత లింగ సమానత్వం గురించి చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్స్ గురించి వివరించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ.. బాలికల విద్యా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలను ప్రయోజనాలను తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫసల్వాది సర్పంచి నిర్మలాదేవి, కులగూర్ సర్పంచ్ ఆశం అలీ, పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులు గవర్నమెంట్ న్యూ హైస్కూల్ షహనాజ్ ఫాతిమా, జెడ్పిహెచ్ఎస్ ఫసల్వాది హెచ్ఎం. సయ్యద్ వహీద్ పాషా పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండితే ఓటరుగా నమోదు కావాలి

- ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ప్రత్యేక శిబిరాల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం కల్పిస్తూ పోలింగ్ బూత్‌ల పరిధిలో శని, ఆది వారాల్లో(20, 21 తేదీల్లో) ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి పరిశీలించారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. ఆయా బీఎల్‌ఓల వద్ద గల ఓటరు జాబితాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరంలో అప్పటి వరకు ఎంతమంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారు? ఎన్ని ఫారమ్ - 6, ఫారం -8 వచ్చాయని ఆరా తీసారు. ఆయా పోలింగ్ బూత్‌లకు సంబంధించి ఓటర్



జాబితాలను పరిశీలిస్తూ చనిపోయిన, డూప్లికేట్ ఓటర్లకు సంబంధించి ఎన్ని వచ్చాయి? చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించారా? అంటూ ఆరా తీశారు. సంబంధిత బిఎల్వోలు చెప్పిన మేరకు ఓటర్ జాబితాలో ఆయా వివరా లను పరిశీలించారు. కొత్త ఓటర్ నమోదు ఉన్నాయా, ఇప్పటి వరకు ఫారం - 6 ఎన్ని వచ్చాయి అన్న వివరాలను ఆయా బీఎల్‌ఓ లను అడిగి తెలుసుకున్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులకు ఆలస్యంగా వచ్చిన బీఎల్‌ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించాలని, బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వారెవరూ ఉండకూ డదని, వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని, ఆయా నిబంధనలను పాటించాలని బీఎల్‌ఓ లకు సూచించారు. ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సూచించారు. 2024 జనవరి1 నాటికి 18 ఏండ్లు నిండినయువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. అనంతరం తారా డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్‌ను సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలో ఎంతమంది విద్యార్థులున్నారు? అందరూ ఓటరు గా నమోదయ్యారా? ఈ రెండు రోజులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇంకా అర్హత ఉండి ఓ ట రుగా నమోదు కాని విద్యార్థులు ఓటరుగా నమోదయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ, తహశీల్దార్లు, తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

గ్రూప్స్ ఫౌండేషన్ కోర్స్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఫిబ్రవరి 1 నుంచి సంగారెడ్డిలోని టీఎస్ బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించనున్న గ్రూప్-1,2,3,4 ఫౌండేషన్ కోర్స్ ఉచిత కోచింగ్ కార్యక్రమానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.జగదీశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మెదక్, సంగారెడ్డి జిల్లాల అభ్యర్థులు ఈనెల 24లోగా ఆన్లైన్లో www.studycircle.cgg.gov.in ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్ మరియు డిగ్రి పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందన్నారు. అభ్యర్థులు డిగ్రి సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆధార్‌కార్డ్, పాస్పోర్ట్సైజ్ ఫోటోతో ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 27 నుంచి 30 వరకు ఉంటుం దన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలన్నారు. మరిన్ని వివరాలకు 08455-277015 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం నిర్వహించిన రాష్ట్ర యూనియన్ల జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులకు అన్యాయం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. కార్మికుల వేతనాలు పెంచకుండా పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్లు సబ్సిడీ ఇస్తున్నారని విమర్శించారు. గత పదేండ్లలో కార్మికులకు వేతనాలు పెంచకుండా ధరలు మాత్రం విపరీతంగా పెంచు తుంటే కార్మికుడు ఎలా జీవిస్తాడని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. అలాగే కేంద్ర ప్రభు



త్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు నాయకులు ఎం.యాదగిరి, మైపాల్, మంగ, వరలక్ష్మి, నాగేశ్వరరావు, నందమ్మ, వెంకటేష్, రాములు, జయరాం, సుధాకర్, దశరథ్, సత్తయ్య పెంటయ్య, బక్కన్న, శేఖర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

- ఫిబ్రవరి 16న జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-సదాశివపేట, జిన్నారం

కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ.. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని.. బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు కె రాజయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలోని పెబ్స్ పెన్నార్‌లో ఆ కంపెనీ యూనియన్ అధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో మల్లేశం, జిన్నారం మండల పారిశ్రామిక ప్రాంతమైన ఖాజీపల్లిలో సీఐటీయూ క్లస్టర్ కార్యకర్తల సమావేశంలో రాజయ్య వేర్వేరుగా మాట్లాడుతూ.. కార్పొరేట్, మతోన్మాద, నయా ఉదారవాద విధానాల వల్ల ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గుర్తించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ మత రాజకీ యాలకు తెరలేపుతూ అయోధ్య రామ మందిరాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. మోడీ మూడోసారి అధికారం రావడం కోసం అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాడని.. దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషించడమే కాకుండా, మతాన్ని పూర్తిగా రాజకీయాలకు వాడు కోవడం దారుణమైన విషయమన్నారు. దేశ ప్రధానమంత్రిగా ఉండి రాజ్యాంగాన్ని గౌరవించకుండా మత కార్యక్రమాలలో పాల్గొనడం విచారకరమన్నారు. పార్లమెంట్ పై జరిగిన దాడి గురించి ఎందుకు చర్చించ లేదని.. పాసులు ఇచ్చిన ఎంపీ పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అలాగే గత ఎన్ని కలప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా.. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నదన్నారు. విద్యుత్ సంస్కరణ బిల్లు, కార్మిక చట్టాల మార్పు, నేషనల్ మానిటైజేషన్, జీఎస్టీ ఇలా అనేక రకాల చట్టాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజల ఆస్తులను దోచు కొని పెట్టుబడుదారులు, కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ కట్ట బెడుతున్నదని మండిపడ్డారు. బీజేపీ చేస్తున్న ఈ మత రాజ కీయాలను తిప్పికొట్టడంలో భాగంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ





చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, (రైతు సంఘాల ఐక్యవేదిక) సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత వ్యవ సాయ కార్మిక సంఘం , అఖిల భారత కిసాన్ సభలు సంయుక్తంగా ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కాబట్టి జిల్లాల్లో ఉన్న పారిశ్రామిక ప్రాంతా కార్మికులు, స్కీమ్ వర్కర్లు, ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు అందరూ గ్రామీణ బంద్, సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెబ్స్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కో సం వారి సంక్షే మం కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మి కులం దరూ పాల్గొని జయప్రదం చేయాల న్నారు. ఈ కార్యక్రమం లో పెబ్స్ పెన్నార్ సమావేశంలో ఎంప్లా యిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, నీలం మల్లేశం, రవికుమార్, నాగరాజ్, మోహన్, శ్రీనివాస్ గౌడ్, పాండు రంగం, మోహన్‌చారి, జావిద్, ఖాజీపల్లిలో సీఐటీ యూ నాయకులు వెంక టే ష్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య, ప్రభు, నరసింహగౌడ్, నరేష్,రామకృష్ణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



బడుగు, బలహీన వర్గాల గొంతుక 'నవతెలంగాణ'

నవతెలంగాణ-రామచంద్రాపురం

పేద, బడుగు, బలహీన వర్గాల గొంతుక 'నవతెలంగాణ' దిన పత్రిక అని.. అటు ప్రజలకు ఇటు ప్రభు త్వానికి మధ్య వారధిగా ఉంటూ అందరి మన్ననలు పొందు తున్నదని కార్పొరేటర్ సింధు అన్నారు. నవతెలంగాణ దిన పత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రామ చంద్రాపురం పట్టణంలో కార్పొరేటర్ సింధు శనివారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు, వర్గాలు, మతాలకు అతీతంగా, ఎవరికీ పక్షపాతం లేకుండా నిక్కచ్చిగా వార్తలను ప్రచురించడంలో నవతెలం గాణ పత్రిక మొదటి వరుసలో ఉంటుందన్నారు. నవతెలం గాణ దినపత్రిక మరెన్నో శిఖరాలను అధిరోహించి ముం దుకు సాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్‌రెడ్డి నాయకులు నారాయణరెడ్డి, నరసింహ,విఠల్,దిలీప్, కునాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సొంత నిధులతో 33 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

నియోజకవర్గం పరిధిలోని మహిళల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వడ్డెర సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన 33 కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి సొంత నిధులతో కొనుగోలు చేసిన 3 ఆటోలను యువకులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి హామీలు గుప్పించి అధికారం



చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. వాటి అమలుకు సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ శ్రీశైలం, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీపాల్, చెన్న రెడ్డి, వడ్డెర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ సంధ్యకు పీహెచ్‌డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి.సంధ్యను డాక్టరేట్ వరించింది. 'పర్యావరణ, జీవ సంబంధ అనువర్తనాల కోసం మెటల్, మెటల్ ఆక్సైడ్ సూక్ష్మ- సమ్మేళనాలు' అనే అంశంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట నాగేంద్ర కుమార్ పుట్టా శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. హై దరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ (రిటైర్డ్) ప్రొఫెసర్ శ్రీధర్ బొజ్జా బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించినట్టు తెలిపారు. సంధ్య తన సంచలనాత్మక సిద్ధాంత వ్యాసంలో మొక్కల సారాలను ఉపయోగించి మెటల్, మెటల్ ఆక్సైడ్, మెటల్ ఫెర్రైట్ సూక్ష్మ- సమ్మేళనాలను సంశ్లేషణ చేయడంలో పర్యావరణ హిత రసాయన సూత్రాల వినూత్న అనువర్తనాలను అన్వేషించినట్టు పేర్కొన్నారు. వివిధ మొక్కల మూలాల నుంచి నానో సమ్మేళనాల ఆకుపచ్చ, సంశ్లేషణను ప్రస్ఫుటం చేస్తుందని, వాటి ఎంపిక, సున్నితత్వం, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈ బయోసింథసైజ్డ్ పదార్థాలు విషపదార్థాలను తొలగిస్తాయని, ఉత్ప్రేరక, బయోమె డికల్ రంగాలలో బాగా ఉపయోగపడతాయని ఈ పరిశోధనలో తేలిందన్నారు. గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, పలువురు ఈ సందర్భంగా సంధ్యను అభినందించారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1993- 94 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చలి తీవ్రత వలన ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు శనివారం దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండురంగ రెడ్డి, ప్రకాష్ రావు పాల్గొన్నారు.



ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
నవతెలంగాణ- కొల్చారం

18 సంవత్సరాలు పూర్తయిన యువతీ, యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి బిఎల్ వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024 సంవత్సరానికి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలలో ఉన్న 579 పోలింగ్ స్టేషన్‌లలో శని, ఆదివారాలలో జరుగుతుందన్నారు. జనవరి 5వ తేదీన పబ్లిష్ చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ, యువకులు ఆయా పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉన్న బిఎల్ఓలకు ఫారం- 6, 7 ద్వారా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బిఎల్ వోలు అందుబాటులో ఉంటారని సూచించారు. అలాగే పేరు, ఫోటో తప్పుగా ఉన్నవారు ఫారం నెంబర్ 8 ద్వారా కరెక్షన్ చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదు ద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఓటు హక్కు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ మహ్మద్ గఫ్ఫార్, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, గిర్ధవర్ ప్రభాకర్, బీఎల్ ఓ భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.



సీఎంఆర్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు

- మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తాం
- ఆర్ఆర్ యాక్ట్ క్రింద 125 శాతం రికవరీ చేస్తాం
- రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

సీఎంఆర్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని, మిల్లర్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తామని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం ఐడిఓసి వీడియో సమావేశ మందిరంలో జిల్లాలో అధిక శాతం సీఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లుల యజమానులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం ఇచ్చిందని, అప్పటిలోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. 13 నెలలు గడుస్తున్నా మిల్లర్లు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, దీనిని తీవ్రంగా పరిగణమిస్తామని హెచ్చరించారు. సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. రైతుల నుంచి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరులోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి రైస్ మిల్లులో పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని తేల్చి చెప్పారు. రికవరీ చేసేటప్పుడు 125 శాతం ఆర్ఆర్ యాక్ట్ క్రింద రికవరీ చేస్తామని హెచ్చరించారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీఎంఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరులోగా ఎఫ్‌సీఐకి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. అవసరమైతే ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్‌కు విరామం ఇచ్చి, సీఎంఆర్ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో బాయిల్డ్ రైస్ నిల్వలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవుపలికారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే జిల్లా యంత్రాంగం తరపున తప్పనిసరిగా వాటిని పరిష్కరిస్తామన్నారు. మిల్లర్లు పంపించే సీఎంఆర్ నిల్వలను వెనువెంటనే దిగుమతి చేసుకునేలా గోడౌన్ల వద్ద కూలీల సంఖ్య పెంచాలన్నారు. మిల్లర్లకు కోరిన వెంటనే గోడౌన్లలో బియ్యం దిగుమతి కోసం ఎక్కడ స్థలం అందుబాటులో ఉంటే అక్కడికి మిల్లర్లను అనుమతించాలని ఎఫ్సీఐ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, డిసిఎస్ఓ బ్రహ్మారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధికి నిరంతర కృషి చేస్తా

ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి
నవతెలంగాణ-చిలిపిచెడ్



మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నిర్వహించి న మండల ప్రత్యేక ప్రణాళిక సమావేశానికి సునితా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తామన్నారు. 2024 సంవత్సరానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని, పల్లెలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశి ప్రభ, అధికారులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ క్యాలెండర్ ఆవిష్కరణ

గీతా విద్యా సంస్థల అధినేత
పి రామాంజనేయులు
నవతెలంగాణ-మనోహరాబాద్



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం తుప్రాన్ పట్టణంలోని గీతా స్కూల్ ఆవరణలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్యతో కలిసి పి.రామాంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి రామాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో వికలాంగుల పట్ల వివక్షత కొనసాగడం బాధాకరమన్నారు. వికలాంగులను సమాజంతో పాటు ప్రజలందరూ ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్‌పీఆర్‌డీ అనేక ఉద్యమలు చేస్తూ వారిని ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన అధైర్యపడకుండా వికలాంగులు వారి పిల్లలను చదివించాలన్నారు . చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తాయన్నారు. వికలాంగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని వినియోగించుకుని ముందుకు సాగాలన్నారు. వికలాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు

ఎస్సై మహ్మద్ గౌస్
నవతెలంగాణ-కొల్చారం



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. కొల్చారం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల వాగుల నుంచి అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తున్నట్టు తమకు సమాచారం ఉందని తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉందన్నారు. అలాగే అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక, మట్టి రవాణాను అరికడతామన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఎవరైనా పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ ఐఎంఎస్ మేనేజర్ కాజా మొయినుద్దీన్
నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



రహదారి నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ ఐఎంఎస్ మేనేజర్ ఖాజా మైనుద్దీన్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట శివారులోని 161వ జాతీయ రహదారి పై జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది ప్రాజెక్ట్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహన దారులు వాహనాలను వ్యతిరేక మార్గంలో నడపరాదని, మద్యం సేవించి నడపరాదని వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడకూడదని పలు సూచనలు చేశారు. పలు వాహనాలకు వెనుక వైపున రెడ్ . ఎల్లో రంగుల స్టిక్కర్లను అతికించడంతోపాటు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హైవే పెట్రోలింగ్ ఏఎస్ఐ షరీఫ్, కృష్ణయ్య వీఆర్వో శివకుమార్, ఆర్పిఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేత

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల పరిధి హకీంపేట్ గ్రామానికి చెందిన పి నవ్య అత్యవసర చికిత్స నిమిత్తం శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో లక్ష రూపాయలు విలువ చేసే ఎల్ఓసీని అందజేశారు. హకీంపేట్ గ్రామానికి చెందిన పి నవ్య కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఎల్ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అందజేశారు.

విద్యుత్ షాక్ తగిలి మూడు గేదెల మృతి

దాదాపు రూ.1.30 లక్షల ఆస్తి నష్టం
నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



విద్యుత్ షాక్ తగిలి మూడు గేదెలు మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామోజీ పల్లి గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఇంటికి వస్తున్న మూడు గేదెలు విద్యుత్ షాక్ తది అక్కడికక్కడే మృతి చెందాయని గ్రామస్తులు పేర్కొన్నారు. రామోజీ పల్లి గ్రామానికి చెందిన బాసాడ సురేష్ చెందిన రూ. 50వేల విలువ గల గేదె, శ్రీశైలంకు చెందిన రూ.40 వేల విలువ గల గేదె, హనుమంతుగారి వెంకటేశంకు చెందిన రూ.40 వేల విలువ గల గేదె అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గేదెలకు ఇన్సూరెన్స్ ఇప్పించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసడ రాజు గ్రామస్తులు చందర్ దేవిదాస్ నాగయ్య ఆగమయ్య సామయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలి

పరిసరాల పరిశుభ్రతలు పాటించాలి
మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్
నవతెలంగాణ-మనోహరాబాద్



పరిసరాల పరిశుభ్రతతో పాటు తడి పొడి చెత్తపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లా పిడి మెప్మా ఇందిరా, ఎన్జీవో ప్రతినిధి సునీత ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంనందు తడి, పొడి చెత్త, ఓం కంపోస్ట్, తాగునీటి, చెట్ల పెంపకంపై పట్టణ మెప్మా ఓటీలు, ఆర్పీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరై మెప్మా సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. మున్సిపల్‌ను ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మున్సిపల్ ఆర్ఐ రమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కుమార్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టచ్ రగ్బీ పోటీలకు 24 మంది ఎంపిక

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మోడల్ స్కూల్ ఆవరణలో జరిగిన మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 టచ్ రగ్బీ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు, క్రీడాకారినిలు పాల్గొన్నారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపిన 12 మంది బాలురు 12 మంది బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు.బాలుర విభాగంలో మంచి ప్రతి భ చూపిన క్రీడాకారులు రోహిత్, భరత్, మనోహర్, వంశీకృష్ణ, చరణ్, భాను, విజయ్, మణికంఠ, రాకేష్, బిట్టు, చాణిక్య, అభిచరణ్ ఎంపికవగా స్టాండ్ బైగా సాయి, రెశ్వంత్, హర్షవర్ధన్, కార్తీక్, దుర్గని విశాల్ ఉన్నారని, బాలికల విభాగంలో గాయత్రి, లాస్య, దివ్య కావ్య అక్షయ, వర్షశ్రీ, సారిబా, నందిని, అఖిల, వైష్ణవి, వర్ష రాణి కుమారి ఎంపికవగా స్టాండ్ బైగా వైష్ణవి, సాహితి, లక్ష్మీ ప్రసన్న, అనురాధ, సెలెక్ట్ అయినారని ఆయన తెలిపారు. ఇక్కడ సెలక్ట్ అయిన బాల, బాలికలు ఈ నెల చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, పిడి వెంకటేష్, సతీష్,రఫీ రెఫరీలు బాలరాజ్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వైజ్ఞాని ప్రదర్శన ఫలితాలు విడుదల

జిల్లా కలక్టర్ రాజర్షి షా
నవతెలంగాణ-మెదక్



జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన ఫలితాలను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విడుదల చేసి విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 18,19వ తేదీలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనను వర్చువల్ పద్ధతిలో నిర్వహించామన్నారు. ఈ ప్రదర్శనలో మొత్తం 181 ఎగ్జిబిట్స్ ఆన్లైన్‌లో నమోదు చేయబడినట్లు తెలిపారు. మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.హుస్సేన్ నేతృత్వంలో కళాశాల అధ్యాపకుల అధ్వర్యంలో మూల్యాంకనం చేశామన్నారు. మొత్తం ఐదు అంశాలలో సీనియర్, జూనియర్ విభాగాలుగా ప్రతి అంశంలో ముగ్గురిని ఎంపిక చేశామన్నారు. మొదటి స్థానం పొందిన విద్యార్థులు మాత్రమే వర్చువల్ పద్ధతిలో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక గణిత పర్యావరణ ప్రదర్శనలో పాల్గొంటామన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొని మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డీఈఓ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి నీలకంఠం, మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవి ఎయిడ్స్‌పైన అవగాహన

నవతెలంగాణ-కౌడిపల్లి



నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిపిఎం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కళజాత ప్రదర్శన శనివారం నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కనకదుర్గ కళా సమితి బుజంగం పొన్నాల బృందం ఆటపాటలతో హెచ్ఐవి ఎయిడ్స్‌పైన ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని, సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రానికి వెళ్లాలన్నారు. హెచ్ఐవి గర్భిణీ స్త్రీలు పీపీటీసీటీ సెంటర్‌కు వెళ్లాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చిన వారి పట్ల వివక్ష చూపకూడదన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా సోకుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం, మురళి, ఓంకారం, కృష్ణ, విధిమౌళి, లక్ష్మీశాంతి, మెదక్ స్కోప్ స్వచ్ఛంద సంస్థ పిడి ఉప్పలయ్య, డిఆర్‌పి నగేష్, సూపర్వైజర్ అమరేందర్, ఉమారాణి, ఆశా వర్కర్ చెన్నమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలి


జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్
నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు పేర్కొన్నారు. పెద్ద శంకరంపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నమోదు చేయాలన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. యాసంగి పంట సాగుకు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఏఈఓలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులు ఎలాంటి పంటలను పండిస్తున్నారో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్, పెద్ద శంకరంపేట మండలాల ఎరువుల దుకాణాల డీలర్లు ఏడిఏ రాంప్రసాద్ వ్యవసాయ అధికారులు రాజేష్ కుమార్, జావేద్, స్వాతి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన కోణం విట్టల్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన గడ్డం శ్రీనివాస్‌ను శనివారం పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్ శాలువాతో సన్మానించారు. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్‌ను నియమించినందుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మంగళ కృష్ణ, నాయకులు సుభాష్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఉప సర్పంచ్‌కు బెలోన కారు బహుమతి

మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్
నవతెలంగాణ-కౌడిపల్లి



గత ఐదు సంవత్సరాలుగా గ్రామానికి, తనకు మంచి పేరు తీసుకొచ్చిన గ్రామ ఉపసర్పంచ్ సాలె వెంకటేశంను తమ కుటుంబ సభ్యులుగా భావించి రూ. 6 లక్షల విలువ చేసే బేలోన కారు ను బహుమతిగా ఇచ్చామని మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి సర్పంచులు, వార్డు మెంబర్లు పంచాయతీల పాలకవర్గం ఈ నెల 31తో ముగియనున్నందున ఘనంగా పాలకవర్గం సభ్యుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉప సర్పంచ్ వెంకటేశం, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్, వార్డు మెంబర్లు సుంచు కలమ్మ, తిమ్మాపూర్ లక్ష్మి, సంధిరి



నరసింహులు, తలారి కిషన్, కాట్రోత్ మోతి, రహీమా సుల్తాన్, నునావత్ సురేష్, గొల్ల పోచమ్మలకు గ్రామస్తుల సమక్షంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం గత ప్రభుత్వాల హయాంలో గ్రామానికి చేసిన మంచి చెడుల గురించి సభలో పలువురితో అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్ మాట్లాడుతూ వార్డు సభ్యులకు పూలమాల శాలువా, బట్టలు, వాచితో పాటు నగదు అందించామన్నారు. గ్రామ సమస్యలపై పోరాడి, గ్రామాభివృద్ధి కోసం పోరాడితేనే గుర్తింపు వస్తుందన్నారు. ఇలాంటి మంచి చేసేవారు గ్రామానికి అవసరమని అప్పుడే గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అడవుల్లో చెట్లను నరికితే కఠిన చర్యలు

చెట్లను నరికిన వ్యక్తుల పేర్లు అధికారులకు చెప్పాలి
సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం
గాజిరెడ్డిపల్లి గ్రామ సభలో ఎఫ్ఆర్‌వో మనోజ్ కుమార్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

అడవుల్లో చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని, అడవుల్లో చెట్లను నరికే వారి పేర్లు అధికారులకు తెలియజేస్తే గోప్యంగా ఉంచుతామని ఎఫ్ఆర్ఓ మనోజ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గాజిరెడ్డిపల్లి గ్రామస్తులతో కలిసి అటవీ శాఖ మండల అధికారులతో ఎఫ్ఆర్ఓ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజిరెడ్డిపల్లి శివారులో గల అడవి భూమిని అక్రమంగా చెట్లు నరికి ఆక్రమణకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులను పట్టుకోవడానికి గ్రామస్తులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవులను నరికితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రాత్రిపూట చెట్లు నరికిన వారి పేర్లను డిపార్ట్మెంట్‌కు తెలియపరచాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. 10 నుంచి 20 రోజుల్లో అటవీ భూమిని గుర్తించి కందకం ఏర్పాటు చేస్తామన్నారు. అక్రమంగా ఫారెస్ట్ భూముల్లోకి ప్రవేశించి, ఫారెస్ట్ అధికారులు చెప్పిన వినకుండా పదేపదే అడవిలో చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వం హరితహారం కింద మొక్కలు నాటితే భావితరాలు బాగుండాలని ప్రభుత్వ పథకాలు పెడుతుంటే సంరక్షణ చేయాల్సింది పోయి అడవిని నరకటం మంచి పద్ధతి కాదని గ్రామస్తులకు తెలిపారు. అడవిలో చెట్లు నరికే వ్యక్తులను గుర్తించి గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సహకరించాలని సూచించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెట్లు నరికిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లు నరికే కార్యక్రమానికి పాల్పడితే వారిపై పిడి యాక్ట్, ప్రభుత్వ పథకాలు వారి కుటుంబానికి రాకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామ్, ఎస్సై ఆనంద్ గౌడ్, సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, రేంజ్ ఆఫీసర్ గీత, సెక్షన్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, గ్రామ ప్రజలు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహా స్వామి జాతర ఉత్సవాలకు రావాలి

ఆవుల రాజిరెడ్డికి ఆహ్వానం
నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ జాతర ఉత్సవాలకు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి ఆలయ అధికారులు, నిర్వాహకులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 21 నుంచి ప్రారంభమవుతున్న ఉత్సవాలకు రావాలని శనివారం ఆలయ కమిటీ ఈవో శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డిలు హైదరాబాద్‌లోని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజు రెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, తదితరులు ఉన్నారు.

డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ
నవతెలంగాణ-మనోహరాబాద్



ప్రమాదాల నివారణ కోసం వాహనాల డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ సూచించారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోగల తూప్రాన్ టోల్ ప్లాజా సమీపంలో జాతీయరహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్, జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి, సికింద్రాబాద్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ వాహనదారుల కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రతి వాహనదారుడు క్రమం తప్పకుండ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జియంఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది, రక్షా సిబ్బంది, పుష్పగిరి కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ వేణు ప్రసాద్, సిబ్బంది, ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, వాహనదారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవ తెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శనివారం మగ్దూంపూర్ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మగ్దూంపూర్ సర్పంచ్ సోము అశోక్ తదితరులు ఉన్నారు.

ఆటో బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవ తెలంగాణ మిరు దొడ్డి



ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ నుండి వీరారెడ్డిపల్లి వెళ్లే మార్గ మధ్యంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం జంగపల్లి గ్రామానికి చెందిన మహేష్, అనిల్, వ్యవసాయ పొలానికి మందుల కొరకు ద్విచక్ర వాహనంపై ఖాజీపూర్ వైపు ఫర్టిలైజర్ షాప్‌కు వెళ్లి తిరిగి స్వస్థలాలకు వెళ్తున్నారు. ఎదురుగా భూంపల్లి వైపు వెళ్తున్న ఆటో బైను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్ బోల్తాపడి నుజ్జునుజ్జు అయ్యాయి. బైక్‌పై ఉన్న అనిల్, మహేష్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స కోసం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని భూంపల్లి ఏఎస్ఐ బిఖ్యానాయక్ తమ సిబ్బంది సంపత్‌తో సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర

నవతెలంగాణ-మర్కూక్



వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా మండ ల మండల కేంద్రమైన మర్కూక్ గ్రామంలో శనివారం సంక్షేమ పథకాలపై ప్రజల కు అవగా హన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలపై వివరించి ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలను మెడికల్ సిబ్బంది ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బిజెపి మర్కూక్ మండలాధ్యక్షులు రమేష్ గుప్తా, మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో అభివృద్ధి సంక్షే మ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సేవలను పథకాలను ఉపయోగించు కోవాలని తెలియజెశారు. ఈ కార్యక్రమం లో ఎపిజివిబి మేనేజర్ నర్సింలు, ఫిల్డ్ ఆఫిసర్ మాధురి , గ్రామ సర్పంచ్ భాస్కర్,మండల వ్యవసాయాదికారి డా.నాగేందర్ రెడ్డి, బ్యాక్ మిత్ర మహేశ్వరి, శ్రీకాంత్ రెడ్డి ,అంజిరెడ్డి, బొద్దుల రమేష్ తదితరులున్నారు

అధికారం లేకున్నా పేదలను ఆదుకుంటాం



నవ తెలంగాణ -గజ్వేల్

అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యన ఉండటం పేదలను ఆదుకుంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలంలోని రంగంపేట్ గ్రామనికి చెందిన భోనగిరి అనూష మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆయన పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కృషితో పేదల అండగా ఉంటామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశానుసారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారి వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, బీఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ లహరి దుర్గారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, నాగరాజు మనోహర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



నవతెలంగాణ-తొగుట

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వేంకట్రావుపేట గ్రామంలో గత శుక్రవారం గుండె పోటుతో మరణించిన సపాయి కార్మికుడు ఈదు గాళ్ల భిక్షపతి, అకస్మాత్తుగా మరణించిన కల్లెపు చంద్రయ్య ఇరు కుటుంబాలను పరామర్శించారు. భిక్షపతి భార్య మల్లవ్వ, కుమారుడు మల్లేశం రూ.2500 పాటు 50 కిలోల బియ్యంఅందించారు. చంద్రయ్య భార్య సత్తవ్వ, మనుమడు నవీన్ లకు రూ.2500 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని మనో ధైర్యం నింపారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు డబ్బి కారి పెంటోజి, రైతుబంధు గ్రామ అధ్యక్షులు బండా రు స్వామి గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సుతారి రాములు, యూత్ అధ్యక్షులు ఎంగలి నరేందర్, వార్డు సభ్యులు కల్లెపు యాదగిరి, నాయకులు ఎర్రోళ్ల చంద్రం, కల్లెపు నరేష్ కుమార్, ఎర్రోళ్ల అర్జు న్, వడ్డే శేఖర్, పోచయ్య ఎల్లం, నర్సింహులు, సుతారి రాంబాబు, నవీన్, కనుకరాజు పాల్గొన్నారు.

పాఠశాలస్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష



నవతెలంగాణ జగదేవపూర్

విద్యార్థులలో వైజ్ఞానిక అభిలాష, ఆసక్తి, వైఖరులు పెంపొందించడానికి గత 34 సంవత్సరాలుగా కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక ఈ సంవత్సరం సైన్స్ ప్రతి భా పరీక్ష నాలుగు దశల్లో నిర్వహించనున్నట్లు జనవి జ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బాల్ రాజు తెలిపారు. ఈ నెల 22న పాఠశాల, 27న మండల, ఫిబ్రవరి 3న జిల్లా, 9, 10, 11న రాష్ట్రస్థాయిలో పరీక్ష ఉంటుందన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కనకయ్య, జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు



నవతెలంగాణ వర్గల్

భారతీయ జనతా పార్టీ నూతన సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంగాడి మోహన్‌రెడ్డిని వర్గల్ మండల బీజేపీ, బీజేవైఎంతో పాటు యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఎల్కంటి మధుసూదన్ రెడ్డి, బీజేపీ గౌరారం బూత్ అధ్యక్షులు పూదరి ప్రశాంత్ గౌడ్ మరియు మంకి యాదగిరి,రాజపేట రాముగౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 22న ఎన్సాన్‌పల్లి గ్రామం, మెడికల్ కళాశాల ప్రాంతం, డి ఎక్స్ ఎన్ కంపెనీ, మిట్టపల్లి, ఎల్లుపల్లి గ్రామాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట రూరల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామం వద్ద నాటినల్ హైవే రోడ్డులో 11కెవి మరియు 33కెవి లైన్ల మార్పు పనులు జరుగుతున్నాయని, ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా 33/11 కేవి ముస్తాబాద్ సబ్ స్టేషన్ ప్రాంతాలలో పనుల మూలంగా రాఘవేంద్ర నగర్, కలకుంట కాలనీ, ఇంద్రనగర్, గడ్డిర్లపల్లి, కోటిలింగాలు, ఎల్లారెడ్డి నగర్, రూరల్ పోలీస్ స్టేషన్, హనుమాన్ నగర్, నాగదేవత దేవాలయ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట టౌన్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.

పచ్చని పొలాల్లో ఇథనాల్ చిచ్చు

- అనుమతులు రద్దు చేయాలని గుగ్గీల్ల, పోతారం రైతుల డిమాండ్
- వ్యర్థాలతో పంటలు నాశనం.. పర్యావరణానికి హానికరమని ఆందోళన

వ్యవసాయమే జీవనాధారంగా బతుకున్న రైతుల జీవితాల్లో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం చిచ్చురేపుతోంది. ఇన్నేండ్లు పొలాల్లో పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల బతుకుల్లో ఆందోళన మొదలైంది. పంట పొలాలను నాశనం చేసే పరిశ్రమ నిర్మాణం అనుమతులను వ్యతిరేకిస్తూ మండలంలోని గుగ్గీల్ల రైతులు కొద్ది రోజులుగా ఆందోళన బాటపట్టారు. ఇప్పుడు పోతారం రైతులు అందోళన చేపట్టడానికి సిద్ధమవతున్నారు. ఈ పరిశ్రమ నిర్మాణానికి గత ప్రభుత్వం ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చి రైతులకు నిద్ర లేకుండా చేసిందని వాపోతున్నారు. మండలంలో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణాన్ని రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

పచ్చని పంట పొలాల్లోకి రసాయన పరిశ్రమలు రావడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామ శివారులో సుమారు 22 ఎకరాల్లో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం, తయారైన ఇథనాల్ ఇంధనాన్ని నిల్వ చేయడానికి పోతారం గ్రామ శివారులో స్టోరేజ్ నిర్మాణం పనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. మరోపక్క పరిశ్రమ నిర్మాణంపై ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టలేదని రైతులు చెబుతున్నారు. ఈ పరిశ్రమ ప్రారంభమైతే చుట్టుపక్కల పొలాలపై ప్రభావం పడుతుందని.. వ్యర్థాలతో పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు దుర్వాసన వస్తుందని, జీవ వైవిధ్యానికి అవరోధంగా మారుతుందని భావించిన రైతులు పరిశ్రమ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే గుగ్గీల్ల గ్రామ శివారుల్లోని పరిశ్రమల వ్యర్థాలు చుట్టుపక్కల సమీప పొలాల్లోకి రావడంతో దుర్వాసన కారణంగా పనులు చేసేందుకు కూలీలు ఎవరూ రావడం లేదని వాపోతున్నారు. ఇక్కడ ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు. వివిధ రూపాల్లో రైతులు నిరసన కొనసాగుతోంది.



అధికారులు, పాలకవర్గం తీరుపై రైతుల ఆగ్రహం

ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీల పాలకవర్గం సభ్యులు కుమ్మక్కై, పరిశ్రమ యాజమాన్యానికి అనుగుణంగా తీర్మానాలు చేసి ప్రభుత్వానికి అందజేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి అధికారులు, పంచాయతీ పాలకవర్గం సభ్యులు సహకరించేలా వ్యవహరిస్తూ తమ జీవితాల్లో మట్టి కొడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో శాంతియుత నిరసన

గుగ్గీల్ల గ్రామ శివారులో నిర్మితమయ్యే పరిశ్రమ చుట్టుపక్కల సుమారు వందల ఎకరాల్లో పంట పొలాలున్నాయి. భవిష్యత్‌లో ఈ పొలాలకు హాని కలుగుతుందనే కారణంగా పరిశ్రమను రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఊరంతా ఒక్కటై నిరసన గళం వినిపిస్తున్నారు.

కాలుష్యంతో పంటలు నాశనం



రైతుల జీవితాల్లో పరిశ్రమ నిర్మాణం అవరోధంగా మారుతుంది. ఈ పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం కారణంగా పంటలు నాశనమయ్యే పరిస్థితి నెలకొంది. గుగ్గీల్ల గ్రామ శివారులో నెలకొల్పిన పరిశ్రమల వల్ల దుర్వాసన వస్తూ వ్యర్థాలు సమీప పొలాల్లోకి వస్తుండడంతో కూలీలు ఎవరూ రావడం లేదు. ఇప్పటికే వివిధ కారణాలతో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. ఈ పరిశ్రమతో మరింత ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉంటుంది. వెంటనే ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలి.

- మానాల రవి, పోతారం

నిబంధనల మేరకే తీర్మానం

పోతారం గ్రామ శివారులో ఇథనాల్ ఇంధన నిల్వ కోసం చేపట్టనున్న గోదాం నిర్మాణానికి నిబంధనల మేరకే పంచాయతీ పాలకవర్గ సభ్యుల తీర్మానం చేసి అధికారులకు అందజేశాం. గోదాం నిర్మాణానికి పైగ్రామస్తుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు డీపీఓ, ఎంపీడీఓ అధికారుల ఆదేశం ప్రకారం పంచాయతీ కార్యాలయం వద్ద నోటీస్ ఏర్పాటు చేసి సుమారు 15 రోజుల గడువుకాలం ముగిసిన తర్వాత పంచాయతీ పాలకవర్గం సభ్యులతో గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం చేసి అందజేశాం.

- నాగు జ్యోతి, పోతారం పంచాయతీ కార్యదర్శి,

మనోవేదనలో సర్పంచ్‌లు

- ఫిబ్రవరి 1తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం
- 499 గ్రామ పంచాయతీలో రూ.10 లక్షలలోపు చెక్కులు 3300
- పెండింగ్‌లో రూ.29 కోట్లు
- పదవీ కాలం పొడిగించాలని వినతి పత్రాల అందజేత

నవ తెలంగాణ - సిద్దిపేట

నెలనెలా నిధులు జమ కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు రాక, మెయింటెనెన్స్ చేయడానికి నిధులు సరిపోక.. అప్పులు చేసి సొంత నిధులతో గ్రామాభివృద్ధికి చేసిన ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, ఫిబ్రవరి 1తో తమ పదవీ కాలం ముగుస్తుందని సర్పంచ్‌లు మనోవేదన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లకు పదవీ కాలం త్వరలోనే ముగుస్తుంది.

పెండింగ్ నిధులు వచ్చే వరకు రెండు సంవత్సరాల పదవీ కాలం పెంచి, వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. 499 గ్రామ పంచాయతీలలో రూ.10 లక్షల లోపు సుమారు 3300 చెక్కులు, రూ.29 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా రూ.0 లక్షల పైన విలువగల చెక్కుల బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నాయని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

499 గ్రామాలలో..

సిద్దిపేట జిల్లాలో 499 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ అభివృద్ధి కోసం మౌలిక సౌకర్యాలతో పాటు,సీసీరోడ్లు, నూతన భవనాల నిర్మాణాలు, మురికి కాలువల నిర్మాణం ఇలా అనేక సౌకర్యాలు ప్రజల కోసం గ్రామాలలో చేస్తుంటారు. చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 10 లక్షల లోపు చెక్కులు వివిధ సబ్ ట్రెజరీ ల పరిధిలో ఇలా ఉన్నాయి. సిద్దిపేట సబ్ ట్రెజరీ పరిధిలో 1129 చెక్కులు వాటి విలువ రూ 17,27,55,204, చేర్యాల సబ్ ట్రెజరీ పరిధిలో 321 చెక్కులు రూ 1,54,80,505, దుబ్బాక సబ్ ట్రెజరీ పరిధిలో 282 చెక్కులు రూ 1,73,56,544, గజ్వేల్ సబ్ ట్రెజరీ పరిధిలో 873 చెక్కులు రూ 4,90,72,399, హుస్నాబాద్ సబ్ ట్రెజరీ పరిధిలో 409 చెక్కులు రూ 2,77,80,735, తొగుట సబ్ ట్రెజరీ పరిధిలో 286 చెక్కులు రూ 1,30,25,891 పెండింగ్ ఉన్నాయి. ఇవే కాకుండా పది లక్షల పైన విలువగల చెక్కులు కూడా అనేకంగా పెద్దపెద్ద గ్రామపంచాయతీలలో పెండింగ్ లో ఉన్నాయని సర్పంచులు చెబుతున్నారు.

నిధులు రాక ఇబ్బందులు

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీల మనుగడ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో ఉన్న జనాభా ప్రతిపాదికన నిధులను ఇస్తుంటారు. ఈ సర్పంచుల పదవీకాలంలో ఐదు సంవత్సరాలలో అనగా 60 నెలలకు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి నిధులు సుమారుగా 25 నెలల నుండి, కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 14 నెలల నుండి రావడంలేదని, దీంతో తమకు వచ్చే నిధులు రాక ప్రజల కోసం అప్పులు చేసి సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పదవి కాలంలో రెండు సంవత్సరాలు కరోనాకాలం వచ్చిందని, ఎన్నికైన సమయంలో సుమారుగా 8 నెలల వరకు చెక్కు పవర్ ఇవ్వలేదని, తమకు పెండింగ్ నిధులు వచ్చేవరకు రెండు సంవత్సరాల పదవి కాలం పొడిగించి, రావాల్సిన బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్ లు కోరుతూ వివిధ శాఖల అధికారులకు, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలను ఇస్తున్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీరి వినతుల పట్ల ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

నిర్వాసితులు ఖాళీ చేయరు.. పేదలకు ఇండ్లు ఇవ్వరు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ కోసం పేదల బాధలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. మల్లన్నసాగర్ నిర్వాసితులు డబుల్ బెడ్ రూమ్‌లో మాకం వేయడంతో డ్రా పద్ధతిలో ఇల్లు వెల్లిన గజ్వేల్ లబ్దిదారులు ఉండాలని ప్రయత్నం చేసిన మల్లన్న సాగర్ నిర్వాసితులు ఖాళీ చేసే అవకాశం లేదు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో బెనిఫిట్స్ వచ్చేవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి బయటకు వెళ్ళేది లేదని అంటున్నారు. పూర్తి బెనిఫిట్స్ వచ్చినవారు కొంతమంది ఖాళీ చేయగా అందులోకి గజ్వేల్ లబ్దిదారులు పోయి ఉన్నారు. 1100 మంది లబ్దిదారులకు అందరి సమక్షంలో డ్రా పద్దతిలో ఇండ్లు వచ్చాయి. డ్రా పద్ధతులు వెల్లిన తర్వాత కూడా ఇల్లు ఇవ్వడం లేదని ఎన్నికల ముందు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. ఎన్నికల అనంతరం ఇస్తామని అప్పటి అధికార పార్టీ నాయకులు, అధికారులు బుజ్జగించి నిరసనను నిలిపివేశారు. పేదలకు వెంటనే ఇండ్లు ఇవ్వాలని సిపిఎం నాయకులు గత కొంతకాలంగా పేదల పక్షాన పోరాటం సాగిస్తున్నారు. ఈ విషయంలో అధికారముకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లలో ఉన్న వాళ్లు బయటకు వెళ్లరు. సొంతింటి కలను నెరవేర్చుకోవ దానికి ఎదురుచూస్తున్న వాళ్లకు ఇళ్లు దక్కవు అన్నట్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితి తయారైంది. లబ్దిదారులు ఎంపికై దాదాపుగా పది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అంద రికీ ఇళ్లు ఇవ్వలేకపోయారు. మునిసిపాలిటీ పరిధిలోని రూ.100 కోట్ల వ్యయంతో 1,250 ఇళ్లను సంగాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 68లో 158 బ్లాకులలో జి ప్లస్ పద్ధతిన నిర్మాణం చేపట్టారు. నిర్మించి దాదాపు నాలుగేళ్లు అవుతున్నా లబ్ధి దారులకు దక్కలేదు. అటు మల్లన్నసాగర్ రిజర్వాయర్లో ఇళ్లు, ఆస్తి కోల్పోయిన వారికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసి పాలిటీ పరిధిలో నిరుపేదల కోసం నిర్మించిన ఇళ్లలో తాత్కాలిక నివాసం ఉంచారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో నిర్మించిన 1250 ఇండ్లలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు తాత్కాలిక నివాసం ఉంటున్నారు ఇల్లు తీసుకోకుండా ప్లాట్ తీసుకొని నిర్మించుకునే వారు తల దాచుకునేందుకు గతంలో అధికారులు కేటాయించారు. వీరితో కొంతమంది ఇక్కడ వారి సామాగ్రిని వేసి సిద్దిపేట హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. వెంటనే వెళ్ళిపోతున్నారు. మరికొందరికి ప్యాకేజీ ఇండ్లు పరిహారం పూర్తి స్థాయిలో దక్కకపోవడంతో ఉంటున్నారు. వారి కారణంగా లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పట్లో అందడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ ఇళ్లను గతేడాది మార్చిలో 1100 మంది గజ్వేల్ ప్రజ్ఞాపూర్కు చెందిన నిరుపేదలకు కేటాయించారు. మునిసిపాలిటీ పరిదిలో వారం రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించగా 3,512 దరఖాస్తులు వచ్చాయి. వాటిని వడపోయగా 1,550 మందిని ఎంపిక చేశారు. వీరిలో లక్కి డ్రా పద్దతిన అందరి సమక్షంలోనే 1100 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. కానీ దాదాపుగా పది నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు లబ్దిదారులకు అందలేదు. మిగిలిన 150 రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి, ఆనాథ పిల్లలకు కేటాయించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్దిదారులను మార్చి 21న మహతి అడిటోరియంలో ఎంపిక చేశారు. లబ్దిదా రులుగా తేలిన వారు డబుల్ బెడ్రూం ఇళ్లలో ఉన్న మల్లన్నసాగర్ భూనిర్వాసితులతో మాట్లాడు కుని వారు ఖాళీ చేసి సొంత ఇళ్లకు వెళ్లిపోగానే వాటి స్థానంలో కొంతమంది వెళ్లి నివాసముంటున్నారు. కొంత మంది లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు సొంతిళ్లకు వెళ్లిపోతుంటే తమ ఇళ్లను మల్లన్న సాగర్ బాధితులు ఖాళీ చేయకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఈక్రమంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దృష్టికి..

అనర్హులకు ఇళ్లు దక్కాయని, ఎంపిక చేసిన వారిలో అనర్హులుంటే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన సమితి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసి డ్రా పద్దతిలో తీసిన 1100 ఇండ్లలో ఇండ్లు భూములు ఉన్నవారే ఇచ్చారని, వారిని తొలగించి నిరుపేదలను గుర్తించి ఇండ్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి స్పందించి త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కారం చేస్తామని మాట ఇచ్చినట్లు సాధన సమితి తెలిపింది.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి





నవ తెలంగాణ మిరు దొడ్డి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెండు రోజుల పాటు గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించామని తహసీల్దార్ గోవర్ధన్ తెలిపారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారాన్ని నింపి బిఎల్వోలకు అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి బిఎల్వోలు రేణుక, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : కరీంనగర్ జిల్లా పరిపాలనాధికారి ఆదేశం మేరకు మండలంలోని గ్రామాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ చేపట్టామని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్యామ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని అయా గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియను తహసిల్దార్ శ్యామ్ సందర్శించి పరిశీలించారు. ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియలో ఓటర్ జాబితాలో మార్పులకు నేటితో ముగియనుందని బీఎల్ఓలు అందుబాటులో ఉండాలని తహసిల్దార్ సూచించారు.

ప్రతి ఇంటికి మామిడి తోరణాలు కట్టాలి

నవ తెలంగాణ -గజ్వేల్



ఈనెల 22న రామ జన్మభూమి అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు నియోజకవర్గంలో ప్రతి ఇంటి గుమ్మానికి మామిడి కొమ్మలు తోరణాలు కట్టాలని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి రోజున ఇంటి ముందు వేసుకున్న మాదిరిగానే రంగురంగుల ముగ్గులు వేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిలో సాయంత్రం పూట దీపాలు వెలిగించు కోవాలన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు అందరూ తలపై చల్లుకొని ఆశీర్వాదం పొందాలన్నారు. ప్రతి ఇంటిపైన కాషాయ జెండా కట్టాలి ఇది ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే ప్రతి ఇంటిపై అయోధ్య రాముని ముద్ర ఉన్న జెండాలు కట్టుకున్నారని ఈ నెల 22 వరకు పూర్తిస్థాయిలో కట్టుకోవాలని ఒక పవిత్ర దినంగా చేసుకోవాలన్నారు. మరో దీపావళి రాబోతుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పవిత్రంగా ఉపాసన దినోత్సవం పాటించుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అయోధ్యలో రాముని విగ్రహం ప్రతిష్ఠ జరుగుతుందని ఆయన చెప్పారు.

ఐదు దీపాలు వెలిగించండి

నవ తెలంగాణ-గజ్వేల్



అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ రోజు 5దీపాలు ప్రతి ఒక్కరు వెలిగించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు కృష్ణాలయంలోని రామాల యంలో దీపాలను వెలిగించాలని రామకోటి రామరాజు తెలిపారు. 500 సంవత్సరాల కల నెరవేరబోతున్న శుభ సందర్భంగా ఈనెల 22న ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలన్నారు. ప్రతి హిందూ బంధువుకు దీపావళి అన్నారు. రామనామ స్మరణతో గడపాలన్నారు. కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ధార రాంచంద్రం, ఆయిల మహేందర్ పాల్గొన్నారు.

నేడు రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మర్కూక్

మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో సోమవారం అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్య క్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని మర్కూక్ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ప్రకట నలో తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నం దేశమంతా ఎదురుచూస్తున్న రామ మందిర ప్రారంభోత్సవ శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కోసం ఎదురుచూస్తున్న సమయం సోమవారం అయోధ్యలో జరుగు తుందని, ఈ కార్యక్రమాన్ని మర్కూక్ రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యక్ష ప్రసారం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల గ్రామంలోని శ్రీరామాంజనేయ భక్తులు ప్రతి ఇంటి నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముని కృపకు పాత్రులు కావాలన్నారు.

ఆవాలతో 8 అడుగుల అయోధ్యా రాముడు

నవ తెలంగాణ -గజ్వేల్



అయోధ్య రాముని భారీ చిత్రాన్ని వినూతనంగా ఆవాలతో 8 అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహిత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామునికి ఎంతో సేవా చేయాలని ఉందని అందుకే చిత్రాన్ని 3రోజులు శ్రమించి భక్తితో చిత్రించానన్నాడు. భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదన్నాడు.

గురుకులాల భద్రత మన బాధ్యత


టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్

నవ తెలంగాణ - సిద్దిపేట



గురుకులాల భద్రత మ న బాధ్యత, సామాజిక సమ స్యలపై పోరాటం చేస్తామని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్(ప్రభు) అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చదివే బిడ్డలకు మెరుగైన విద్య, ఆరోగ్యము, మౌలిక వసతులు, నూతన భవముల నిర్మాణం కొరకై ముందడుగు వేస్తు వస్తున్న టి జి పి ఏ సంఘం, సంఘం బలోపేతం చేస్తూ గురుకులాల్లో చదువుకునే మన బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి, సామాజిక సమస్యలపై, తెలంగాణ ప్రభుత్వం గురుకులాల అధికారుల అనుసందానంతో ముందుకు సాగుతూ పని చేస్తామని అన్నారు. ఈ సిద్దిపేట జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,జనరల్ గురుకు లాల పేరెంట్స్ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. టి జి పి ఏ సిద్దిపేట జిల్లా నూతన కమిటి అధ్యక్షులుగా బండి తిరుపతి, ప్రధానకార్యదర్శి గడ్డం ప్రేమ్ రాజ్ లు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా బండి తిరుపతి, ప్రధానకార్యదర్శి గడ్డం ప్రేమ్ రాజ్, అధ్యక్షులు గౌరవ అధ్యక్షులుగా గాజుల నందయ్య,,ఉపాధ్యక్షులు బచ్చలి నర్సింహులు, జ్యోతి ఆంజనేయులు, వెల్దండి పరశయ్య, కోషాదికారి అంబటి మహేశ్ కుమార్, సంయుక్త కార్యదర్శి గొంద్ర మల్లేశం, రొడ్డ ఐలయ్యలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర సెక్యూరిటి పోర్స్ కన్వీనర్ డి ఎస్ నందం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్ర లావణ్య, రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధానకార్యదర్శి కొండి సత్యం, సెక్యూరిటి పోర్స్ సభ్యులు ఎ పి అనీల్ లు పాల్గొన్నారు.

ఉత్తమ డిగ్రీ కళాశాల అవార్డు అందుకున్న ప్రతిభ డిగ్రీ కళాశాల



నవ తెలంగాణ - సిద్దిపేట

స్థానిక ప్రతిభ డిగ్రీ మరియు పీజీ కళాశాల అంబిటియస్ కారియర్ అనే స్వచ్చంద సంస్థ ద్వారా ఉత్తమ డిగ్రీ కళాశాల ఎంపికై శనివారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి సూర్య ప్రకాష్ రావు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు ప్రతిభా కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి వి రావు పాల్గొన్నారు.

పొదుపు చేయటం అలవర్చుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

నెలలో కనీసం ఒక రోజు సంపాదనను పొదుపు చేయటం వలన ఆపదలో ఇతరులపై ఆధారపడకుండా ఉండగలుగుతామని రాజగోపాల్ పేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కడారి తిరుపతి రెడ్డి అన్నారు. నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యులైన సొప్పరి సాయిలు, సుంచనకోట యాదగిరిలు ఇటీవలే మరణించారు. వారికి సంఘం తరఫున మంజూరైన సామూహిక నిధి, బీమా క్లైం, అభయనిధి విపత్సాహాయం ఒక్కొక్కరికి రూ.40 వేలు నగదును నామినిలైన స్వరూప, మాదవిలకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమ పద్ధతిలో నియమిత పొదుపు చేసుకునే అవకాశాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పురుషుల సంఘంలో సభ్యుడిగా నమోదైన వారు సామూహిక బీమా నిధి పథకంలో చేరితే ఎలాంటి మరణం సంభవించినా నామినీకి రూ.40 వేల నగదును సహవికాస సంస్థ ద్వారా అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు రాజపేట గోపాల్ పాలక వర్గసభ్యులు రాగుల మల్లేశం, వల్లపురెడ్డి రాంచంద్రారెడ్డి, పులి రవి, దేవులపల్లి నర్సింగారావు, గణకుడు కోల రాజశేఖర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామి కూలీల పని హక్కులను కాపాడాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవ తెలంగాణ-మిరుదొడ్డి : ఉపాధి హామి కూలీల పని హక్కులను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, అధార్ బెసిడ్ వేతనాల చెల్లింపు పద్దతులను చేపట్టి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని ఉల్లంఘిస్తు పని హక్కులను కాలరాస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఉపాధి హామి చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘించిందని ఆరోపించారు. ఉపాధి హామి చట్టం ప్రకారం సంవత్సరంలో కుటుంబానికి వంద రోజుల పని కల్పించి, కనీస వేతనంతో పాటు,ఆడ మగ సమాన వేతనం చెల్లించాలన్నారు. గ్రామీణ ప్రజల వలసలను అపాలనే ప్రధాన ఉద్దేశంతో గత యుపిఎ ప్రభుత్వం 2005 నుంచి ఉపాధి హామి చట్టాన్ని అమలులోకి తీసుకవచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కూలీ వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం పొరాటం చేయాలని, సామాజిక తనిఖిని సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష సహకారంతో చెకుముఖి సైన్స్ సంబరాలు

నవ తెలంగాణ-గజ్వేల్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ వారి సహకారంతో " చెకుముకి సైన్స్ సంబరాలు-2023 నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింలు తెలిపారు. శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన ! శాస్త్రీయ అధ్యయనం !! శాస్త్రీయ ఆచరణ !!! అనే నినాదాలతో బాల బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం గత 33 సంవత్సరాల నుంచి ఉమ్మడి రాష్ట్రస్థాయిలో, అలాగే తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా నిరంతరంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గజ్వేల్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కే.సునీత గోడ పత్రికను ఆవిష్కరించారు. పాఠశాల స్థాయి జనవరి 22న, మండల స్థాయి జనవరి 27న, జిల్లా స్థాయి ఫిబ్రవరి 3న నిర్వహిస్తామన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను చెకుముకి సంబరాలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. అలాగే జన విజ్ఞాన వేదిక నాయకులు, కార్యకర్తలు గత



20 సంవత్సరాలు నుంచి గజ్వేల్ మండలంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చుకునే విధంగా కృషి

చేస్తున్నందుకు వారిని అభినందించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పెద్ద ఎత్తున చెకుముకి సంబరాలలో పాల్గొనేందుకు ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను వ్యక్తిగతంగా రాయాల్సి ఉంటుందని, మండల స్థాయి టెస్టులో పాల్గొనుటకు ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఒక విద్యార్థిని ఎంపిక చేసి తరగతికి ఒకరి చొప్పున ముగ్గురు విద్యార్థులను మండల స్థాయి పరీక్షకు ఎంపిక చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రచురణ అయిన "విద్యార్థి చెకుముకి సైన్స్ మాసపత్రిక"లో బాల బాలికల సైన్స్ విజ్ఞానం వికాసం కోసం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సైన్స్ సంగతులు, శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు కొత్త కొత్త ఆవిష్కరణలు, శాస్త్రవేత్తలకు సంబంధించిన సమాచారం ఉంటుందన్నారు. చెకుముకి మాసపత్రికను చదవాలని విద్యార్థులను కోరారు. గజ్వేల్ మండల పిఆర్టియు అధ్యక్షులు ఉడెం వేమారెడ్డి, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గజ్వేల్ మండలం జన విజ్ఞాన వేదిక బాధ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చైర్మెన్



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో సీసీ రోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, క్యూరింగ్ చక్కగా చేసి, పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, వార్డ్ అధ్యక్షులు బాకీ స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులు కరీం, నాయకులు అటుకూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు తల్లిదండ్రుల భాగస్వామ్యం మరువలేనిది



నవతెలంగాణ-మర్కూక్

పాఠశాలకు తల్లిదండ్రుల భాగస్వామ్యం మరువలేనిదని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేబర్తి గ్రామానికి చెందిన నీరడి సురేష్ టిఎస్ఎస్‌పి డిసిఎల్‌లో జూనియర్ లైన్మెన్‌గా విధులు నిర్వర్తిస్తూ అంగడికిష్టాపూర్ పాఠశాలలో తన కూతురు నీరడి వర్షిణి చదువుతున్న ఐదవ తరగతిలో తాను సాధిస్తున్న విద్యా ప్రమాణాలను, విద్యార్థి ప్రగతిని తెలుసుకొని సంతృప్తి చెంది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా పాఠశాలకు రూ. 10 వేలతో మూడు ఫ్యాన్లను విద్యార్థులకు అవసరమైన నోటుబుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఏర్ల బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి హారిక, చిన్నికృష్ణ , విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులున్నారు.

22న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

నవతెలంగాణ-తొగుట





అయోధ్యలో రాముని ప్రతిష్ఠ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించాలని పిఆర్టియు టీఎస్ తొగుట మండల శాఖ అధ్యక్షులు పుల్లగుర్ల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి లచ్చుగారి కనకా రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ వందల సంవత్సరాల వివాదం ముగిసి దేశవ్యాప్తంగా ఆనందంగా అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. దేశ ప్రజలంతా ప్రతి ఇంటా వేడుక చేసుకుంటున్న శుభ సందర్భమన్నారు. 22వ తేదీ అయోధ్యలో రాముని ప్రతిష్ఠ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు. అయోధ్య రాముని ప్రతిష్ఠ వేడుకల్లో రాష్ట్రంలో, దేశంలో కుల, మతాలు, ప్రాంతాలకతీతంగా అందరూ పాల్గొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ఠ దేశంలో వందల సంవత్సరాల వివాదానికి ముగింపు పలుకిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీరాముని ధర్మమార్గం వ్యక్తికి ఆచరణీయమని రామాయణం ప్రపంచానికి ధర్మ మార్గాన్ని చూపే గొప్ప గ్రంథమన్నారు. చరిత్రలో వేల సంవత్సరాలు నిలిచిపోయే ముఖ్యమైన కార్యక్రమం అయోధ్యలో రాముని ప్రతిష్ఠించడమని తెలిపారు. అందరూ తమ తమ ఇళ్ళలో, గ్రామాల్లో, కాలనీల్లో పూజా కార్యక్రమాల్లో, సామూహిక వేడుకల్లో పాల్గొనడానికి వీలుగా 22న సెలవు ప్రకటించాలని కోరారు. రామాలయ ప్రతిష్ఠ రాజకీయాలకతీతంగా దేశ ప్రజలందరూ చేసుకుంటున్న గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ఇది రాజకీయ కోణంలో కాకుండా హైందవుల విశ్వాసంగా చూడాలని, హిందువుల ఆరాధ్య దైవం రాముని ప్రతిష్ఠ గొప్ప కార్యక్రమం అయినందున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సెలవు ప్రకటించాలని కోరారు.

వంటిమామిడికి మార్వాడీలు రావద్దు

వంటిమామిడి బచావో మార్వాడికో హటావో



నవతెలంగాణ-ములుగు

వంటిమామిడిలో చైతన్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో వ్యాపారులందరూ దుకాణ సముదాయాలను బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్వాడీల వలన తమకు ఉపాధి కరువవుతుందని, కొత్తగా మార్వాడీలు వంటిమామిడికి రావద్దన్నారు. వంటిమామిడిలో ఉన్న దుకాణ సముదాయాల బిల్డింగ్ ఓనర్లు కూడా మార్వాడీలకు కిరాయికి ఇవ్వొద్దన్నారు. ఒక్క మార్వాడి షాప్ వలన 10 షాపుల వాళ్లు ఉపాధి కోల్పోతున్నారన్నారు. అందువలన కొత్తగా వచ్చే మార్వాడిలకు వంటిమామిడిలో స్థలం లేదని, వారు వంటిమామిడికి రావద్దని చైతన్య వ్యాపార సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు షాపుల బందును విజయవంతం చేశారు.

రామాలయంలో పంచామృత అభిషేకాలు



నవతెలంగాణ-చేర్యాల : అయోధ్యలో ఈ నెల 22న భవ్యంగా బాల రాముని ప్రతిష్ఠా కార్యక్రమం సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని రామాలయంలో శనివారం సీతా రామచంద్ర, లక్ష్మణ హనుమంతులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు సుమారు 300 జంటలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 1990-92లో కరసేవకులుగా వెళ్లిన మేక బాల సిద్ధయ్య, అయిత రాజు, ఉదయ ప్రకాశ్, అంకుగారి శశిధర్ రెడ్డి, పుర్మ సంజీవరెడ్డి, బూరుగు కనకయ్యను రామాలయం కమిటీ సభ్యులు కొండయ్య, పెంటయ్య, రాజు, కిరణ్, సురేష్, ఉపేందర్, రాజశేఖర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం 1500 మందికి అన్నదానం నిర్వహించారు.

29న ఎస్ఎంసీ ఎన్నికలు



నవతెలంగాణ-నంగునూరు : జనవరి 29వ తేదీన నిర్వహించబోయే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల వివరాలను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పోగుల అశోక్ వెల్లడించారు. శనివారం నంగునూరు మండలంలోని గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పోగుల అశోక్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, హాస్టల్ వార్డెన్ రాజేశ్వరిలు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ పై అధికారుల సూచన మేరకు విద్యార్థుల అభివృద్ధికి తాము పాటుపడుతున్నామని, ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులపై శ్రద్ధ నిలిపామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు పీఈటీ టీచర్ కవిత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీజీపీఏ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-బెజ్జంకి

జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో టీజీపీఏ రాష్ట్రాధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్(టీజీపీఏ) జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని పెరకబండ గ్రామానికి చెందిన వడ్లూరీ పర్శరాం, కల్లేపల్లి గ్రామానికి చెందిన బిగుల్ల రాజు కార్యనిర్వాహక కార్యదర్శిగా, రొడ్డ ఐలయ్య సంయుక్త కార్యదర్శిగా, మంకాల రాజు కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైనట్టు అంబాల ప్రభాకర్ ప్రకటించారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామకపత్రం అందజేశారు. టీజీపీఏ జిల్లా కార్యవర్గ కమిటీలో బెజ్జంకి మండలానికి సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర కమిటీకి వడ్లూరీ పర్శరాం కృతజ్ఞతలు తెలిపారు.

దళిత మహిళ సర్పంచ్‌పై దౌర్జన్యం చేసిన
పెత్తందారులను అరెస్టు చేయాలి

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
దళిత మహిళ సర్పంచ్‌కు రక్షణ కల్పించాలి
కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చారనే సాకుతో వడ్డేపల్లి దళిత మహిళ సర్పంచ్ మొక్కగల్ల స్వరూపపై అగ్రకుల పెత్తందారులు దౌర్జన్యం చేయడం పట్ల కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ తీవ్రంగా ఖండించారు. హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారులు దళిత మహిళ సర్పంచ్ మొక్కగల్ల స్వరూపను గ్రామ సంతకు పిలిచి దౌర్జన్యం చేయడం ధారుణమన్నారు. పరిశ్రమను పెట్టాలంటే వివిధ ప్రభుత్వ డిపార్మెంట్ల అనుమతులు ఇస్తేనే సాధ్యమవుతుందని, కానీ ఇవన్నీ తెలిసిన పెత్తందారులు అమాయకమైన దళిత మహిళ సర్పంచ్‌పై దౌర్జన్యం చేయడమేమిటని ప్రశ్నించారు? భయాందోళనతో గ్రామం విడిచి వెళ్లిపోయింది. గ్రామానికి తిరిగి రావడంతో దౌర్జన్యానికి దిగారన్నారు. పరిశ్రమ వద్దు అనుకుంటే ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి అనుమతులను రద్దు చేయించుకోవాలన్నారు. కానీ అమాయకమైన మహిళా సర్పంచ్‌పై దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. దౌర్జన్యం చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,దళిత మహిళా సర్పంచ్ స్వరూపకు రక్షణ కల్పించాలని కేవీపీఎస్ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మానిక్ హెచ్చరించారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-వర్గల్ :

నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని వర్గల్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డి. రాజేందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. 5796 మంది విద్యార్థులు పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా 3734 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 2062 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్ :

నర్సాపూర్ పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. అయితే పట్టణంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహిం చిన పరీక్ష కేంద్రంలో 168 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 109 మంది విద్యార్థులు మాత్రమే హాజరై పరీక్షలు రాశారు. 59 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. విష్ణు పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 208 మంది విద్యార్థులకుగాను 134 మంది విద్యార్థులు మాత్రమే హాజరై పరీక్షలు రాశారు. 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాకుండా గైరాజరయ్యారని ఎంఈఓ బుచ్చా నాయక్ తెలిపారు.

సిద్ధన్నపేటలో ఓటు హక్కు కోసం దరఖాస్తులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శనివారం కొత్త ఓటింగ్ నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బెదురు తిరుపతి మాట్లాడుతూ 18 సంవత్సారాలు నిండిన యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భవాని, లావణ్య, గ్రామ నాయకులు బొల్లు సారయ్య, నకిర్త ఎల్లం, ఆదినారాయణ, యువకులు బొల్లు సంపత్ , నాంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



జీవితంపై విరక్తి చెంది ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రమైన హవేలీ ఘనపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుమ్మరి సాదు (38) ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల క్రితం అప్పులు చేసి నూతన ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల నుంచి చేసిన అప్పులు ఏ విధంగా తీర్చాలని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.


మెరుగైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

నవ తెలంగాణ-మిరుదొడ్డి



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడంతో పాటు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కృష్ణమూర్తి అనే ఉపాధ్యాయుడు గత నాలుగు సంవత్సరాలుగా ఉదయం 8 గంటలకే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు ఒక్క సెలవు కూడా ఉపయోగించుకోకపోవడం ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల కోసం అనునిత్యం పరితపించే కృష్ణమూర్తిలాంటి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేయడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ ప్రవీణ్ బాబు, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు

చేసిన పనులు గుర్తింపునిస్తాయి



నవతెలంగాణ-నంగునూరు

గ్రామాభివృద్ధికి చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోరని గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ అన్నారు. మండల పరిధిలోని గట్ల మల్యాల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం తిప్పని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నాసు ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు రంగు వెంకన్న, ఖమ్మం శ్రీవాణి, పోగుల సతీష్, తిప్పని తిరుమల, పుల్లూరి సుజాత, దండ రాజవ్వ, గ్రామ కార్యదర్శి లలిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సిద్దిపేట సీపీ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట సీపీతో జిల్లా అభివృద్ధి, శాంతిభద్రతలు తదితర అంశాలపై చర్చించారు.

12 మంది పేకాట రాయుల అరెస్ట్

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని కుసున్నూరు గ్రామంలో శనివారం 12 మంది పేకాటరాయుళ్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రరారం..

శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కుస్నూర్ గ్రామ వాగు పక్కన పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో.. స్థానిక ఎస్సై సిబ్బంది గౌస్, అశోక్, రాజేందర్, రవితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాట మొత్తంగా 12 మంది పేకాట ఆడుతుండగా.. ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఏడుగురు పారిపోయినట్టు ఎస్సై తెలిపారు. పట్టుబడిన వారిలో వెంకటేశం, మౌలానా, అమీర్, సంగమేష్, యాదుల్ ఉన్నారని.. వారి వద్ద నుంచి మొత్తం రూ.19,900 నగదును సీజ్ చేసినట్టు చెప్పారు. వారి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఎవరైనా పేకాట ఆడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట ఒక వ్యసనం లాంటిదని.. దాని వల్ల ఎంతోమంది అప్పులపాలై కుటుంబాలు నాశనం చేసుకున్నారన్నారు. కాబట్టి ఎవరూ కూడా పాకాట ఆడొద్దని.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మనసు నియంత్రణతోనే జీవితంలో విజయం సాధ్యం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు 'పీస్ ఆఫ్ మైండ్ మరియు జీవిత లక్ష్యానికి' అనే అంశంపై హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ గజేంద్రస ాద్ చౌదరి శనివారం సెమినార్ క్లాస్ మరియు వ్యక్తిత్వ వికాస సూచనలు ఇచ్చారు. మనసు నియంత్రణ, అలవాట్లు, మనం చేసే సాంగత్యమే జీ త గమ్యాన్ని నిర్ణయిస్తుందన్నారు. విద్యార్థులు ఎప్పుడు ఒకరితో, మరొకరు పోల్చుకోకూడదనిన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ , డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, నీలకంఠం, కరస్పాండెంట్ పోల వెంకటేశం, లెక్చరర్లు చంద్రశేఖర్, గంగయ్య, సునీత, వరలక్ష్మి, ప్రియాంక, రాజు, శ్రీకాంత్, ప్రవీణ్, సంగమేశ్వర్‌రెడ్డి, నర్సింలు, గణేశం పాల్గొన్నారు.

నేడు జిన్నారానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదివారం జిన్నారం మండలంలో పర్యటించనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొంటారన్నారు.

22న సెలవుదినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

అయోధ్యలోని శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఈనెల రేపు(సోమవారం) దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాయని.. తెలంగాణ ప్రభుత్వం కూడా సెలవు దినంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, అయోధ్య శ్రీరామ మందిర్ దర్శన్ అభియాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండాపురం జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనే విధంగా స్కూళ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం ప్రకటించాలన్నారు.

జిన్నారంలో ఓటరు అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో మండల రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు, బీఎల్‌వోలు ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంపై శనివారం ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం గుండా ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. 18 ఏండ్లు నిండిన యువతీ యువత ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల డిప్యూటీ తప ాసీల్దార్ మల్లికార్జున్, గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, జిన్నారం మండల రెవెన్యూ అధికారులు సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సంగారెడ్డికి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

నవతెలంగాణ-సంగారెడ్డి

వికసిత్ భారత్ సంకల్పయాత్రలో సంగారెడ్డికి చేరుకున్నది. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ఐబి ప్రాంగణంలో ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏండ్లలో పేదల కోసం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎల్ఈడి వీడియోల ద్వారా వివరించారు. అనంతరం ప్రభుత్వ డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కెనరా బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రాజు, వికసిత్ భారత్ జిల్లా కోఆర్డినేటర్ కొండాపురం జగన్, కౌన్సిలర్ రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, మురళీధర్ రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమిష్టి కృషితోనే హ్యాట్రిక్ విజయం

- చిట్టి ఉమేష్ పాదయాత్ర ప్రారంభిస్తూ

ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

బీఆర్ఎస్ కార్యకర్తల సమిష్టి కృషి మూలంగానే పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండా మూడోసారి రెపరెపలాడిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు చిట్టి ఉమేష్.. ఉస్మాన్ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి చిలుకూరు బాలాజీ దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవ ప్రాణం చాలా విలువైంది

నవతెలంగాణ-జహీరాబాద్



సమాజంలో అన్నిటికంటే మానవ ప్రాణం చాలా విలువలతో కూడుకున్నదని జైన్ మత గురువు సాధ్వి ప్రజ్ఞా జీ అన్నారు. చిరాక్‌పల్లిలోని ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన రోడ్డు వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డ్రైవర్లకు, ప్రయాణికులకు, ఆర్టీఏ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలను పాటిస్తే.. ప్రమాదాలు జరగవన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు, పొగ మంచ ులో వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తే 90 శాతం రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ఎంతోమంది యువకులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ జీవీఎస్ గౌడ్, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

'పాత పంటల జాతర'కు ఘన స్వాగతం





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలో చేపడుతున్న 24వ పాత పంటల జాతరకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సంక్రాంతి పండగ రోజు ప్రారంభమైన ఈ జాతర.. జహీరాబాద్, కోహిర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ జాంగార్బోలి తాండాకు చేరుకుంది. గుడిగర్‌పల్లి, లక్ష్మీ నాయక్ తాండా, శాఖపూర్ మదులైతాండాలగుండా కొనస ాగుతుంది. ఈ జాతరకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నరేష్, పూల్‌సింగ్, ధర్మీబాయి, సుశీల, కమలి బాయి, తట్టు నారాయణ యాదవులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ మాట్లాడుతూ.. గత 24 ఏండ్లుగా మాజీ డైరెక్టర్ పీవీ సతీష్ చేసిన కృషి ఫలితంగా.. నేడు గ్రామ గ్రామాన పాత పంటలను సాగు చేయడమే కాకుండా వాటి ద్వారా ఆహార ఉత్పత్తులను తయారు చేసి పట్టణ ప్రాంతాల్లో విక్రయించడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న డీడీఎస్ వారి కేఫ్ఎ తనిక్, హెూటల్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. నేడు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు.. వాటి నిర్మూలనకు, కొత్త వ్యాధులు రాకుండా ఉండేందుకు చిరుధాన్యాల వంటకాలపై ఆసక్తి చూపుతున్నారన్నారు. పట్టణ ప్రాంతంలోని వివిధ వైద్యశాలలకు చెందిన వైద్యులు కూడా చిరుధాన్యాలను భుజించాలని.. వాటితో తయారు చేసిన ఆహార పదార్థాల్లో పోషిక విలువలు ఎక్కువగా ఉంటాయని తెలుపుతున్నారన్నారు. గత 24 ఏండ్లుగా డీడీఎస్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని.. వారికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కో-ఆర్డినేటర్ వినయ్ కుమార్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నవతెలంగాణ-ఝరాసంగం



గ్రామంలో నెలకొన్న మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, హరితహారం, ఉపాధి హామీ పనికి సంబంధించిన సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని అందుకు గ్రామస్తులంతా సహకరించాలని ప్యారవరం గ్రామ సర్పంచ్ సంజీవమ్మ అన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ అధ్యక్షతన శనివారం గ్రామ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయకులకు పదవి శాశ్వతం కాదని పదవి ఉన్నా లేకున్నా విద్యార్థుల పై చదు వులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం పంచాయతీ ఆవరణలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్, పంచాయతీ సెక్రటరీ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు రాజు కుమార్, వార్డ్ మెబార్స్, పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, దుర్గయ్య, ఏఎస్ఎం, గ్రామప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జపాన్, జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయినా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ జపాన్, జర్మనీల్లో నర్సింగ్ ఉద్యోగావకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఏ.వందన ఒక ప్రకటనలో తెలిపారు. 22నుంచి 30 ఏండ్ల వయసు గల బీఎస్సీ నర్సింగ్/ జిఎన్ఎం/ఏఎన్ఎం డిప్లమా హెూల్డర్లు జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగావకాశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు నెలకు రూ.1.5 -1.8 లక్షలు పొందుతారన్నారు. జర్మనీలో నర్సింగ్ అప్రెంటిస్ షిప్ ప్రోగ్రాం కోసం 18 నుంచి 28 ఏండ్ల వయసులో ఇంటర్మీడియట్లో 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. జర్మనీలో విజయవంతమైన ప్లేస్మెంట్ పై అభ్యర్థులు శిక్షణా సమయంలో నెలకు ఐఎన్ఆర్ ఒక లక్ష రూపాయలు స్టాఫ్ అండ్, ఉద్యోగ నియమకం తర్వాత నెలకు మూడు లక్షల జీతం పొందుతారన్నారు. జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్ జర్మనీలో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు తర్వాత హైదరాబాదులో అందించబడతాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను tom-com.germany @gmail.comకు మెయిల్ చేయవచ్చని.. లేదా 8919 047600/9573945684/6302292450ని సంప్రదించవచ్చు అన్నారు.

ఈనెల 29న ఎస్ఎంసీ ఎన్నికలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 29 తేదీన ఉదయం 7 నుంచి 1 వరకు ఎస్ఎంసి ఎన్నికలు జరగను న్నాయని న్యాల్‌కల్ మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. మండలంలోని 65 పాఠశాలలు 5250 విద్యార్థులు ఉన్నారని.. వారి తల్లిదండ్రులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఎస్ఎంసి చైర్మెన్‌లను ఎన్నుకోవాలన్నారు. చైర్మెన్ల పదవీ కాలం రెండేండ్లు ఉంటుందన్నారు.



మా గ్రామాలకు పంచాయతీ హెూదా కల్పించండి

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధి నుంచి తమ గ్రామాలను వేరుచేసి ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని అలీనగర్, చెట్ల పోతారం, గడ్డపోతారం గ్రామస్తులు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకట్‌కు శనివారం వినతి పత్రం అందించారు. ప్రస్తుతం గ్రావ ుపంచాయతీ పరిధిలో కిష్టయ్యపల్లి, గడ్డపో తారం, చెట్లపోతారం, అలీనగర్ గ్రామాలు ఉన్నాయి. కాగా గడ్డపోతారం గ్రామపంచాయతీ నుంచి అలీనగర్, చెట్లపోతారం, గడ్డపోతారం లను విడదీయాలని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశం చారి, ఉప సర్పంచ్ మమతపెంటేశ్, పలు వురు వార్డు సభ్యులు, నాయకులు పెంటేశ్, నర్సిం గరావు, రాజు శివ సత్యనారాయణ నగేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.